JANA SAINYAM
జనసైన్యం
ప్రజల పక్షం జనసైన్యం
తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 293 12 శుక్రవారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లి స్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5


## కరీంనగర్‌లో చివారులోని

# 13 ఎకరాల మేలకుంట చెరువును కబ్జా

కరీంనగర్ లోని సీతారాంపూర్ శివారులో గల 'మేలకుంట శిఖం' ప్రభుత్వ భూమిని (సర్వే నెం. 71, 72) అక్రమ కబ్జాల నుండి కాపాడి, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో కరీంనగర్ రెవిన్యూ డివిజన్ అధికారి (=ఖూ) గారికి ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను, ప్రభుత్వ నివేదికలను అధికారులు బేఖాతరు చేయడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

భారీగా ప్రభుత్వ భూమి కబ్జా: సీతారాంపూర్ శివారులోని సర్వే నెం. 71, 72 లో గల 13 ఎకరాల 26 గుంటల మేలకుంట శిఖం ప్రభుత్వ భూమి భారీగా కబ్జాకు గురైంది. తప్పుడు పత్రాలతో మున్సిపాలిటీ నుండి అనుమతులు పొంది ప్రైవేట్ భవనాలు, అపార్ట్మెంట్లు, విద్యాసంస్థలు, ఫంక్షన్ హాళ్లు నిర్మించారని ఆరోపించారు.


నిరూపితమైన అక్రమాలు: తేదీ 22-12-2023 నాడు డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ ఆధ్వర్యంలో కొత్తపల్లి, చొప్పదండి, కరీంనగర్ రూరల్ సర్వేయర్లతో కూడిన ఉమ్మడి బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసింది. దాదాపు 40 మందికి పైగా అక్రమార్కులు ఇక్కడ నివాసాలు, బేస్మెంట్లు నిర్మించినట్లు ప్రభుత్వ నివేదికే స్పష్టం చేసింది.




జనసైన్యం సిటి












కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు: రెవెన్యూ అధికారులే ఇవి అక్రమ కట్టడాలని తేల్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఇంకా చెరువును, నాలాను కబ్జా చేస్తూ అపార్ట్మెంట్లు, రోడ్ల నిర్మాణాలు నిరంతరాయంగా సాగుతూనే ఉన్నాయి.

మునిగిపోతున్న కాలనీలు - ప్రజల ఇబ్బందులు: చెరువు, నాలాలు కబ్జా అవ్వడం వల్ల స్వల్ప వర్షానికే ఆర్టీసీ వర్క్‌షాప్ సమీపంలోని సూర్యనగర్ కాలనీ పూర్తిగా జలమయమవుతోంది. కరీంనగర్ - జగిత్యాల రోడ్డు చెరువును తలపిస్తుండటంతో వాహనాలను దారి మళ్లించాల్సి వస్తోంది.

అధికారులందరికీ తెలిసే ఈ అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు ... ఉన్నతాధికారులు స్పందించి ప్రస్తుతం అక్కడ జరుగుతున్న అపార్ట్మెంట్లు, భవన నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలి. అక్రమ కట్టడాలను కూల్చివేసి, మేలకుంట చెరువును, ప్రభుత్వ భూమిని రక్షించాలని డిమాండ్ చేశారు." ఫిర్యాదు చేసిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామెర బద్రి నేత ఉన్నారు.



రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు






దేవ దియాన్ష్ కు జన్మదిన శుభాకాంక్షలు

# రైతన్నలారా..... ఇకనైనా మారండి



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**జనసైన్యం సిటి**

జమ్మికుంట కేవీకేలో 'ప్రకృతి వ్యవసాయంపై రైతుల సమ్మేళనం' కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి.రసాయన ఎరువుల ద్వారా పండిస్తున్న పంటలను కొని తినడమంటే... పైసలిచ్చి రోగాలను కొని తెచ్చుకోవడమేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రైతులంతా రసాయన ఎరువుల వాడకాన్ని విడనాడి ప్రక్రుతి వ్యవసాయంపై ద్రుష్టి సారించాలని కోరారు. ప్రక్రుతి వ్యవసాయం ద్వారా వచ్చే పంటకు మద్దతు ధర రాదనే బాధ అక్కర్లేదన్నారు. సేంద్రీయ వ్యవసాయం చేసిన రైతులు కోటీశ్వరులు అయ్యే అవకాశముందన్నారు. కోటి మంది రైతులను ప్రక్రుతి వ్యవసాయంవు మళ్లించడమే ప్రధాని నరేంద్రమోదీ ధ్యేయమన్నారు. మోదీ 4400 రోజుల పాలన పూర్తి నేపథ్యంలో ఆయన స్పూర్తితో రాబోయే రెండేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25 వేల మంది రైతులను ప్రక్రుతి వ్యవసాయంవైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని క్రుషి విజ్ఞాన కేంద్రంలో "ప్రకృతి వ్యవసాయంపై రైతుల సమ్మేళనం" కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మీ, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ శత్రు నాయక్, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, కేవీకే వ్యవస్థాపక సభ్యులు విజయపాల్ రెడ్డి, సీనియర్ సైంటిస్టు వెంకటేశ్వర్ రావు, కిసాన్ మోర్చా నాయకులు మహిపాల్ రెడ్డి, క్రిష్ణారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్స్ ను, ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. భూమి పూజ చేశారు. మొక్క నాటారు. ప్రక్రుతి వ్యవసాయం చేస్తున్న రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ప్రక్రుతి వ్యవసాయాన్ని పెంపొందించేందరుకు క్రుషి విజ్ఞాన కేంద్రం చేస్తున్న క్రుషిపై ఆరా తీశారు. అనంతరం బండి సంజయ్ ప్రసంగించారు. ముఖ్యాంశాలు...

గోమాత, భూమాత, భరతమాత...నినాదంతో మూడేళ్లపాటు 6 వేల 18 మంది రైతులతో 19 గ్రామాల్లో 10 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తూ, రాబోయే రోజుల్లో 50 వేల ఎకరాల్లో సాగు లక్ష్యంగా ముందుకు సాగుతున్న జమ్మికుంట క్రుషి విజ్ఞాన కేంద్రం నిర్వాహకులను, సిబ్బందిని మనస్పూర్తిగా అభినందిస్తున్నా. ఈ దేశంలో కోటి మంది రైతులను ప్రక్రుతి వ్యవసాయంవైపు మళ్లిస్తానని ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపు స్పూర్తితో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రాబోయే రెండేళ్లలో 25 వేల మంది రైతులను ప్రక్రుతి వ్యవసాయం వైపు మళ్లిస్తా. జమ్మికుంట కేవీకే ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.రసాయన ఎరువులతో వ్యవసాయం చేస్తూ అధిక పంట పండిస్తూ... రోగాలు కొని తెచ్చుకుంటున్నాం. ఉజ్బెకిస్తాన్ వంటి దేశం రసాయనాలు వాడటంవల్ల సర్వనాశనమైంది. దేశానికి అన్నపూర్ణగా విలసిల్లిన పంజాబ్ లో రసాయన ఎరువుల వాడకం ఎక్కువ కావడంవల్ల క్యాన్సర్ రోగులు ఎక్కువయ్యారు. క్యాన్సర్ రోగుల కోసం ప్రత్యేక ట్రైన్ వెళుతున్న ద్రుశ్యాలు అత్యంత బాధాకరం. గోమాతనే ఉదాహరణకు తీసుకోండి. రోజూ పాలు ఇస్తోంది. దానికి సరైన మేత, విశ్రాంతి ఇవ్వకుండా, కేవలం ఎక్కువ పాలు కావాలని బలవంతం చేస్తూ ఇంజక్షన్స్ ఇస్తే... ఏమవుతుంది? కొంతకాలం ఎక్కువ పాలిస్తుంది. తరువాత అది బలహీనపడిపోతుంది. పాల విషపూరితమవుతాయి. గోమాత పరిస్థితి విషమం అవుతుంది. అదే పరిస్థితి వ్యవసాయ భూమికి కూడా వర్తిస్తుంది. గడ్డి మందు తాగితే చనిపోతాం. అలాంటి మందును వ్యవసాయానికి వినియోగించడం ఎంత వరకు కరెక్టో ఆలోచించండి. ఇకనైనా మనం మారకపోతే భావితరాలు మనల్ని క్షమించబోవు.

ఇప్పుడు మార్కెట్ లో ఏ వస్తువు కొనాలన్నా భయమేస్తోంది. బియ్యం, పప్పు, నూనె మొదలు పండ్ల దాకా అన్నీ కెమికల్స్. మామిడి పండు మార్కెట్ లో కొని తినడమంటే... పైసలిచ్చి రోగాన్ని కొని తెచ్చుకున్నట్లే తయారైంది. హైదరాబాద్ లో మామిడి కాయ తినడంవల్ల ఇద్దరు చనిపోయారు. గత 25 ఏళ్లుగా నాకు జ్వరం దగ్గు లేదు. కానీ హైదరాబాద్ లో పాలు తాగడంవల్ల పాయిజనై 5 రోజులపాటు బెడ్ కే పరిమితం కావాల్సి వచ్చింది. ఇలాంటి వ్యవసాయం మనకు అవసరమా? సమాజంలో రోగాలకు కారకులం మనమే. నివారణ చేయాల్సిన బాధ్యత మనదే.

అందుకే నరేంద్ర మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో "రసాయన ఎరువులపై ఆధారాన్ని తగ్గించి, ప్రకృతి/సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం లక్ష్యంతో ముందుకు సాగుతోంది. దేశాన్ని '»Natural Farming Hub"గా తీర్చిదిద్దేందుకు క్రుషి చేస్తోంది. ప్రత్యేక మిషన్ ను ఏర్పాటు చేశారు. 2015లో పరంపరాగత్ కృషి వికాస్ యోజన (PKVY), PM-PRANAM, National Mission on Natural Farming వంటి పథకాలను ప్రవేశపెట్టారు.

జాతీయ ప్రకృతి వ్యవసాయ జాతీయ మిషన్ (National Mission on Natural Farming) కు గతేడాది బడ్జెట్ లో ఏకంగా 2 వేల 481 కోట్ల రూపాయలను కేటాయించినం. దేశవ్యాప్తంగా 38,043 సేంద్రీయ వ్యవసాయ క్లస్టర్లు ఏర్పాటు చేసినం. కోటి మంది రైతులతో ప్రకృతి వ్యవసాయం చేయించడమే లక్ష్యంగా పనిచేస్తున్నం. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఏటా ఎకరానికి 4 వేల రూపాయల చొప్పున రెండేళ్ల పాటు ప్రోత్సాహక సహాయం అందిస్తున్నం. జీవామృతం, బీజామృతం తయారీపై రైతులకు నిరంతరం ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాం. ఫలితంగా ఇప్పటికే 20 లక్షల మందికిపైగా రైతులు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ పొందారు. ప్రకృతి వ్యవసాయం చేయడమంటే మన దేశ సంపద ఇతర దేశాలకు తరలిపోకుండా కాపాడుకోవడమే అని విషయం కూడా మీరు తెలుసుకోవాలి. అదేమిటనుకుంటున్నారా? రైతుల కోసం విదేశాల నుండి పెద్ద ఎత్తున ఎరువులు, పురుగు మందులను దిగుమతి చేసుకుంటున్నామని మీకు తెలుసా? ప్రతి ఏటా ఎరువుల సబ్సిడీ పేరుతో రైతులకు దాదాపు 2 లక్షల కోట్ల రూపాయలను మనం ఖర్చు చేస్తున్నామని మీకు తెలుసా? అందులో విదేశాల నుండి ఎరువులను తెప్పించుకునేందుకే ఏటా 1 లక్షా 20 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నామని మీకు తెలుసా? మన దేశ బడ్జెట్ 50 లక్షల కోట్ల రూపాయలైతే... అందులో 1 లక్షా 20 వేల కోట్ల సొమ్మును ఎరువుల దిగుమతి కోసమే విదేశాలకు చెల్లిస్తున్నాం. మోదీగారొచ్చాక గత 12 ఏళ్లలో 18 లక్షల కోట్ల సొమ్మును మనం విదేశాలకు చెల్లించి ఎరువులు, పురుగు మందులు తెచ్చుకున్నామనే విషయం మీకు తెలుసా?

అందుకే మోదీగారు మన ఆరోగ్యం కోసం, మన దేశ భవిత కోసం ఇటీవల పొదుపు పేరుతో సప్త సూత్రాలు చెప్పారు గుర్తుందా? అందులో ఎరువుల వాడకం తగ్గించాలని చెప్పే సూత్రం ఒకటి. ఇవిగాకుండా ముడి చమురు, ఎలక్ట్రానిక్స్, బంగారం, వంట నూనెలు కూడా ఇందులో ప్రధానంగా ఉన్నాయి. ఒక్క పెట్రోల్, డీజిల్ కోసమే ఏటా మనం 11 లక్షల 50 వేల కోట్ల రూపాయలను విదేశాలకు చెల్లిస్తూ దిగుమతి చేస్తున్నాం. ఫోన్లు, టీవీలు, స్మార్ట్ వాచీల పేరుతో ఏటా 7 లక్షల కోట్ల రూపాయలకుపైగా మన దేశ సొమ్మును విదేశాలకు చెల్లించి దిగుమతి చేసుకుంటున్నాం. ఇగ బంగారం కోసం ఏటా 6 లక్షల కోట్ల రూపాయలకుపైగా విదేశాలకు చెల్లిం దిగుమతి చేసుకుంటున్నాం. వాటిపై మోజుతో మనం కష్టపడి సంపాదించిన సొమ్మునంతా విదేశాలకు తరలిస్తున్నాం. అందుకే మన రూపాయి విలువ రోజురోజుకూ క్షీణిస్తూ డాలర్ విలువను పెంచుతున్నాం. ఇవన్నీ ఆలోచించిన తరువాతే మోదీగారు వాటిని దిగుమతి చేసుకోవడం తగ్గించుకోవాలని కోరుతున్నాం. అదే సమయంలో మేకిన్ ఇండియా పేరుతో స్వదేశీ వస్తువుల తయారీకి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. "మేక్ ఇన్ ఇండియా", "స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా" పేరుతో పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు చేస్తున్నాం. దేశవ్యాప్తంగా 2 లక్షల 23 వేలకుపైగా గుర్తింపు పొందిన స్టార్టప్‌లు ఏర్పడి వీటి ద్వారా 23 లక్షల 36 వేల మందికిపైగా ప్రత్యక్షంగా ఉద్యోగాలు వచ్చాయి. అందుకే తెలంగాణలోని రైతాంగాన్ని నేను కోరేదొక్కటే. ఇకనైనా రసాయన ఎరువులను విడనాడండి. ప్రక్రుతి వ్యవసాయంవైపు మళ్లండి. మద్దతు ధర రాదనే విషయాన్ని పక్కనపెట్టండి. కోటీశ్వరులు అయ్యే అవకాశముంది. సేంద్రీయ వ్యవసాయ పంటలను కొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. మోదీ ప్రధాని బాధ్యతలు చేపట్టి 4,400 రోజులైంది. ఈ సందర్భంగా ప్రక్రుతి వ్యవసాయంపై విస్తృత అవగాహన కల్పించాలని మోదీ పిలుపునిచ్చారు. ప్రజలంతా ప్రక్రుతి వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు కొనడానికి సిద్దంగా ఉన్నారు. రైతులంతా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేంద్రీయ పంటలు సాగు చేయాలని కోరుతున్నా. అట్లాగే ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటిపై సోలార్ ను ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నా.





## వేంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు

## ఆపదలో ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇద్దరి రక్తదానం



**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆపదలో ఇద్దరు వ్యక్తులు రక్తదానంతో ఆదుకున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాపోలు గోపి కృష్ణ తెలిపారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం నాగులపేట గ్రామానికి చెందిన వృద్ధుడు (80) గుండెకు ఆపరేషన్ నిమిత్తం చెలిమెడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆపదలో రెండు యూనిట్ల "ఏ" పాజిటివ్ రక్తం అవసరం కాగా సంస్థ సభ్యులు ఎం. గోపీనాథ్ రెడ్డి మరియు ఎం. ఓదెలు వెంటనే స్పందించి రక్తదానంతో ఆదుకున్నారు. ఈ సందర్భంగా రక్తదానంతో ప్రాణదాతలుగా నిలిచిన ఇరువురిని ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆర్ గోపి కృష్ణ మరియు సభ్యులు కె. ప్రవీణ్, జి. తిరుపతి, ఎం రవిచందర్, ఎస్ నిఖిల్ తదితరులు అభినందించారు.

## నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలి



**జనసైన్యం సిటి**

నాణ్యమైన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామలలో విత్తన విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.విత్తన నిల్వలు, లైసెన్సులు, కొనుగోలు అమ్మకాల రికార్డులు, బిల్లులు మరియు గోదాముల నిర్వహణను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ చేపడుతోందని తెలిపారు. విత్తన విక్రేతలు తప్పనిసరిగా నిబంధనల ప్రకారం రికార్డులు నిర్వహించాలన్నారు.తనిఖీల సందర్భంగా వివిధ కంపెనీల విత్తనాల నిల్వలు,ప్యాకింగ్ వివరాలు, గడువు తేదీలు , విక్రయ విధానాలను పరిశీలించారు. నకిలీ లేదా నాణ్యత లేని విత్తనాల విక్రయం, అధిక ధరలకు అమ్మకాలు ఇతర అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కోనుగోలు చేసిన వాటికి బిల్లు తీసుకొని మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ చొరబాటుదారుల నిరోధక "3డి సూత్రం" సఫలం అయ్యేనా !



**డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి**

ప్రపంచంలోనే అత్యధిక అక్రమ చొరబాటుదారులు భారతదేశంలోనే ఉన్నారు. అక్రమ చొరబాటుదారుల సమస్య దేశాభివృద్ధికి విఘాతంగా నిలుస్తున్నది. 1951 -2011 మధ్య కాలంలో భారతదేశ హిందూ జనాభా 84 శాతం నుంచి 79 శాతానికి తగ్గడం గమనించారు. ఇదే సమయంలో భారత్‌లో ముస్లిమ్‌ల జనాభా 9.8 శాతం నుంచి 14.2 శాతానికి పెరగడం గమనార్హం. హిందు పౌర సమాజం కుటుంబ నియంత్రణ పాటిస్తూ ఒకరు లేదా ఇద్దరు పిల్లల నినాదాన్ని నిజం చేస్తూ హిందూ జనాభా తగ్గడానికి కారణం అవుతున్నారు. ముస్లిం సమాజంలో కుటుంబ నియంత్రణ పాటించకుండా సంతానోత్పత్తి రేటు పెంచుతూ, ప్రతి జంట 5 నుండి 10 మంది పిల్లల్ని కనడంతో పాటు బంగ్లాదేశ్, పాకిస్తాన్, మియన్మార్, బర్మా లాంటి పొరుగు దేశాల నుంచి విపరీతంగా అక్రమ చొరబాట్లతో భారత్‌లో వారి జనాభా భారీగా పెరగడం గమనించారు. నేడు కనీసం 2 కోట్ల అక్రమ చొరబాటుదారులు భారత్‌లో ఉన్నట్లు ప్రాథమిక అంచనా. పొరుగు దేశాల అక్రమ చొరబాట్లతో దేశ సరిహద్దు రాష్ట్రాలు/జిల్లాల్లో ముస్లిమ్‌ల జనాభా గణనీయంగా పెరగడం జరుగుతోంది. అస్సాంలో 29.6 శాతం వరకు, పశ్చిమ బెంగాల్‌లో 70 శాతం వరకు ముస్లిం జనాభా పెరగడానికి ప్రధాన కారణంగా అక్రమ చొరబాట్లు మాత్రమే అని నిర్ధారించారు. అక్రమ చొరబాటుదారులతో దేశ వనరుల దోపిడీ, ఆర్థిక భారం పెంచడం, దేశ భద్రత సమస్యలు ఉత్పన్నం కావడం, జాతీయ నిర్ణయాలను ప్రభావితం చేయడం లాంటి అవాంఛనీయ ఘటనలు జరుగుతున్నాయి.

**శరణార్థులు, అక్రమ చొరబాటుదారుల మధ్య వ్యత్యాసం:**

శరనార్థులకు, చొరబాటుదారులకు చాలా వ్యత్యాసం ఉంది. శరణార్థులు తమ మతాన్ని, ప్రాణాలను కాపాడుకోవడానికి నిస్సహాయ స్థితిలో భారత్‌కు వస్తారు. చొరబాటుదారులు ఆర్థిక లేదా ఇతర దేశ వ్యతిరేక కారణాలతో భారతదేశంలోకి ప్రవేశిస్తారు. ముఖ్యంగా గత రెండు దశాబ్దాలుగా బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి అక్రమంగా చొరబడిన బంగ్లాదేశీయుల సంఖ్య కోట్లలో ఉందని తెలుస్తున్నది. పశ్చిమ బెంగాల్‌లో దీదీ అనైతిక, దేశ ద్రోహ పాలనలో బంగ్లాదేశీ ముస్లిమ్ పౌరులకు సరిహద్దుల వద్ద రెడ్ కార్పెట్ పరిచి ఆహ్వానించి వారికి ఆధార్, ఓటరు ఐడి, రేషన్ కార్డులను యద్ధేచ్ఛగా ఇవ్వడానికి భారీ పరిశ్రమలనే తెరిచారని నేడు స్పష్టం అవుతోంది. ఈ చొరబాటుదారులు జలగలుగా మారి భరతమాత రక్తాన్ని పీల్చి బలహీన పరిచే దుశ్చర్యలకా పాల్పడుతూ, టిఎంసీ పార్టీ గెలుపుకు కారణం అవుతూ వచ్చారు. మే 4, 2026 ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లో భాజపా భారీ మెజారిటీతో గెలిచి టిఎంసీ రౌడీ రాజ్య పాలనను బయట పెట్టడం చూస్తున్నాం. టిఎంసీ నేతలు నేడు బజారులో నడిచే పరిస్థితులు లేనంతగా ప్రజాగ్రహం పెల్లుబుకుతోంది. అర్హత కలిగిన శరనార్థులకు దేశం పౌరసత్వం ఇవ్వడం జరుగుతుంది.

**భారత ప్రభుత్వ 3డి సూత్రం :**

అక్రమ చొరబాటుదారులకు పౌర సత్వం ఇవ్వకుండా, అక్రమంగా పొందిన పౌరసత్వాలను రద్దు చేసి వెనక్కి పంపించడానికి "3డి సూత్రాల"ను ప్రయోగిస్తున్నారు. పొరుగు దేశాల నుంచి జరుగుతున్న అక్రమ చొరబాట్లను నిరోధించడానికి, అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన పరాయి పౌరులను వెనక్కి పంపించడానికి సిఏఏ చట్టం పరిధిలో "3డి పాలసీ"ని తీసుకురావడం జరిగింది. "గుర్తించండి, తొలగించడం, బహిష్కరించండి" లేదా "డిటెక్ట్, డిలీట్, డిపోర్ట్" అనే 3డి విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నది. అక్రమ చొరబాటుదారులను గుర్తించడం, భారత ఓటరు జాబితాలో లేదా ఇతర అధికారిక పత్రాలను తొలగించడం, వారిని వారి వారి స్వంత దేశాలకు పంపించడానికి 3డి సూత్రాలను అమలు చేయడం కొనసాగుతోంది. నేడు బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొని ఉన్నది. మన బిఎస్ఎఫ్, బార్డర్ గార్డ్ బంగ్లాదేశ్ దళాల మధ్య ఘర్షనలతో పాటు బంగ్లాదేశ్ పౌరులు కూడా చొరబాటుదారుల పక్షాన నిలిచి గొడవలకు దిగడం జరుగుతున్నది. భారతదేశం - బంగ్లాదేశ్ మధ్య 4,092 కిమీ సరిహద్దులో అక్రమ చొరబాట్లు, స్మగ్లింగ్, అక్రమ రవాణాలను నిరోధించడానికి ముళ్ల కంచె నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ కంచె నిర్మాణం పనులకు బార్డర్ గార్డ్ బంగ్లదేశ్ దళాలతో పాటు సరిహద్దు ప్రాంత ప్రజలు కూడా మన బిఎస్ఎఫ్ దళాలకు తీవ్రమైన అడ్డంకులను సృష్టించడానికి ప్రయత్నాలు చేయడం సోచనీయం.

చొరబాటు అనేది రాజకీయ సమస్య కాదని, అది ఒక జాతీయ సమస్య అని అర్థం చేసుకోవాలి. అక్రమ వలసల వల్ల మత, సామాజిక, జనాభా నమూనాలపై ప్రతికూల ప్రభావాలు పడతాయని తెలుసుకోవాలి.

## నెలాఖరులో కలెక్టరేట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత ప్రారంభం

**జనసైన్యం సిటి**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో నూతన కలెక్టరేట్ కార్యాలయ భవనాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్..

ఈ నెలాఖరు లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేత ప్రారంభం కానున్న కరీంనగర్ కలెక్టరేట్ నూతన భవనం పనులు పూర్తి కావడంతో అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేటర్లు ,తదితర అధికారులు ,నాయకులు

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...

కరీంనగర్ జిల్లా కేంద్రంలో నూతన కలెక్టరేట్ భవనానికి గతంలో నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ చాలా పనులు మిగిలిపోయి పరిస్థితి ఉండే జిల్లా కలెక్టర్ గా చిత్ర మిశ్రా గారు బాధ్యతలు స్వీకరించిన తరువాత భవన నిర్మాణం పై ప్రత్యేక శ్రద్ధ చేపట్టారు..మిగిలిపోయిన పనులు పై ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పనులు పూర్తి చేయడం జరిగింది..నెల చివర వారంలో ముఖ్యమంత్రి కలెక్టరేట్ ప్రారంభిస్తారు...

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేస్తారు..జాతీయ జెండా ఆవిష్కరిస్తారు..భవనం ప్రారంభం తర్వాత జిల్లా కేంద్రంలో ఉన్న సమీకృత కార్యాలయాలు ఇతర భవనాలు కూడా ఇక్కడే ఉపయోగించడం జరుగుతుంది..పాత భవనానికి కావాల్సిన సౌకర్యాలు కల్పించి దానిని కూడా ఇతర కార్యాలయాలకు ఉపయోగించుకోవచ్చు..కలెక్టరేట్ కట్టే సమయంలో జిల్లా అధికారులకు ప్రత్యేకించి నివాస గృహాలు కట్టే కార్యాచరణ ఉండే కానీ ఇప్పటికే గతంలో నిర్మించిన జిల్లా అధికారుల నివాస గృహాలు సరిపోతుంది.. బాగుంది దానిని వాడుకోవడం జరుగుతుంది..

నూతన కలెక్టరేట్ కార్యాలయంలో గ్రీనరీ ,ల్యాండ్ స్కెప్ సుడా ఆధ్వర్యం లో చేయడం జరిగింది.కరీంనగర్ కలెక్టరేట్ కి ప్రజలు రావడానికి పోవడానికి ఇబ్బంది లేకుండా దారి విస్తరించడం జరుగుతుంది.కలెక్టరేట్ లో పని విధానం ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండే విధంగా

నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం,గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇళ్లు,రాబోయే కాలంలో కొత్త పెన్షన్లు ,మున్సిపల్ అంశాలు పరిపాలన కేంద్రంగా రాష్ట్రంలోనే జిల్లా అగ్రగామిగా ఉండాలి..రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ గడ్డ అగ్రగామిగా ఉంచుతాం..టూరిజం , ఇండస్ట్రీ తో పాటు ఎడ్యుకేషన్ హబ్ గా శాతవాహన యూనివర్సిటీ ఉంది లా కాలేజీ ,ఫార్మసీ కాలేజీ తీసుకొచ్చాం.. గత 10 సంవత్సరాలుగా ఒక్క కొత్త కోర్సు కూడా రాలేదు.హెల్త్ హబ్ గా మెడికల్ కాలేజీ ఉంది.. టీచింగ్ హాస్పిటల్ గా అప్గ్రేడ్ చేయడం జరిగింది...జిల్లా అభివృద్ధి కి నేను శ్రీధర్ బాబు ,అడ్లూరి లక్ష్మణ్ శాసన సభ్యులతో కలిసి చేస్తున్నాం..

హెలిప్యాడ్ గ్రౌండ్ వినియోగంలోకి తేవడం జరుగుతుంది..

ముఖ్యమంత్రి గారి ప్రోగ్రాం లో శాతవాహన యూనివర్సిటీ కాలేజీ ప్రోగ్రామ్స్ ఉన్నాయి...మున్సిపల్ ,ఇతర శాఖల అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారు..మానేరు రివర్ ఫ్రంట్ మేము వచ్చిన తర్వాత నే సెకండ్ ఫేజ్ స్టార్ట్ చేసాం..

మానేరు రివర్ ఫ్రంట్ తీగల వంతెన ఏమైంది.. డంప్ యార్డు తరలింపుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని కోరాం..కేంద్ర మంత్రి కట్టర్ వచ్చినప్పుడు డంప్ యార్డు తరలించాలని విజ్ఞప్తి చేశాం..

## పురస్కార గ్రహీత "శర్మ "కు ఆత్మీయ సత్కారం



**జనసైన్యం సిటి**

శ్రీ చైతన్య పీజీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ నాగిళ్ల సదాశివ శర్మ ఇటీవల నెల్లూరు లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో "ఆచార్య రత్న" పురస్కారాన్ని అఖిల భారత జాతీయ బ్రాహ్మణ ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు అవధానం సాయికుమార్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా శర్మను విద్యా రంగానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. నేటి అధ్యాపకులు ఆయనను ఆదర్శంగా తీసుకుని విద్యా రంగ అభివృద్ధి కి తగినంత సేవలందించాలని సూచించారు. అనంతరం శర్మను అధ్యాపకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం. దత్తాత్రేయ శర్మ, కె. వి. ఎన్. ఆచార్య, సుబ్రహ్మణ్య శర్మ, మరియు కె. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం లంబాడీ ఉన్నత అధికారులను టార్గెట్ చేస్తే సహించం

**జనసైన్యం సిటి**



బంజారా జేఏసీ కన్వీనర్ భూక్య తిరుపతి నాయక్ పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి కనుసన్నాల్లోనే తెలంగాణ రాష్ట్రంలో కేవలం లంబాడీ సమాజానికి చెందిన ఉన్నతాధికారులపై జరుగుతున్న వరుస ఏసీబీ దాడులు, విచారణల పేరుతో సాగుతున్న పరిణామాలు గిరిజన సమాజంలో తీవ్రతి తీవ్రమైన ఆందోళనకు కారణమవుతున్నాయి. తాజాగా ఆర్ & బీ ఈఎన్‌సీ జరుప్ల మోహన్ నాయక్ పై జరిగిన ఏసీబీ చర్యల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అవినీతి చేసిన వారు ఎవరైనా శిక్షించబడాలి. చట్టం ముందు అందరూ సమానమే. అయితే తెలంగాణలో చట్టం అందరికీ సమానంగా అమలవుతుందా? లేక కొందరిపై మాత్రమే ప్రత్యేక దృష్టి పెట్టి అమలు చేస్తున్నారా? అనే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ఎందుకు పదేపదే లంబాడీ అధికారుల పేర్లే వార్తల్లో కనిపిస్తున్నాయి? ఎందుకు లంబాడీ సమాజంలో అనుమానాలు పెరుగుతున్నాయి? రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇవ్వవలసిన అవసరం ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనులు, ముఖ్యంగా లంబాడీ వర్గానికి చెందిన ఉన్నత అధికారులు, నాయకులు, ప్రజల పట్ల వివక్షపూరిత వైఖరి కనబడుతోందనే అభిప్రాయం సమాజంలో బలపడుతోంది. ఇది కేవలం కొందరు వ్యక్తుల సమస్య కాదు. లక్షలాది లంబాడీల బిడ్డల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం స్థిరపడటంలో లంబాడీ సమాజం కీలక పాత్ర పోషించింది. తెలంగాణ ఉద్యమం నుండి రాష్ట్ర అభివృద్ధి వరకు ప్రతి రంగంలో లంబాడీలు తమ వంతు బాధ్యత నిర్వర్తించారు. అలాంటి సమాజానికి తగిన రాజకీయ ప్రాధాన్యం, అధికార వ్యవస్థలో తగిన గుర్తింపు, నిర్ణయాత్మక స్థానాల్లో భాగస్వామ్యం కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనే భావన రోజురోజుకూ మా జాతిలో బలపడుతోంది.

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్న గిరిజన ప్రజాప్రతినిధులు వీూ ఌ మీూజ, మీూూ లు ఇతరాత్ర ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కూడా తమ మౌనం వీడాలి. సమాజం ఆత్మగౌరవం దెబ్బతింటున్న సమయంలో పదవుల కోసం పాకులడుతూ మౌనం పాటించడం నాయకత్వ లక్షణం కాదు. మీ పదవులు లంబాడీ ప్రజల ఓట్ల వల్లే వచ్చాయి. కాబట్టి లంబాడీ సమాజానికి జరుగుతున్న అన్యాయంపై మీ వైఖరి ఏమిటో ప్రజలకు స్పష్టంగా చెప్పాలి. మేము మరోసారి స్పష్టం చేస్తున్నాము. అవినీతి చేసిన వారిపై చర్యలు తీసుకోవడాన్ని మేము వ్యతిరేకించడం లేదు. కానీ చట్టశీ అమలు పేరుతో కేవలం ఒక వర్గాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకున్నారనే భావన కలిగించే చర్యలు ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీస్తాయి. అందువల్ల అన్ని చర్యలు పూర్తిస్థాయి పారదర్శకతతో, నిష్పాక్షికంగా జరగాలి. జుఅష మోహన్ నాయక్ కేసు పై వెంటనే ఉపసంహరించుకోవాలి కావాలనే దురుద్దేశంతోనే మా జాతి బిడ్డల ఎదుగుదలను టార్గెట్ గా చేసుకొని గిరిజన ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలతో జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలి.. ఈ రాష్ట్ర ప్రభుత్వం కేవలం గిరిజనుల ఓట్లతోనే

ఏర్పాటయింది అని వేదికల మీద గొప్పలు చెప్పుకునే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆ విశ్వాసం లేకుండానే మా లంబాడీ ప్రజల ఆత్మగౌరవాన్ని, హక్కులను, రాజకీయ ప్రాతినిధ్యాన్ని నిర్లక్ష్యం చేసే ధోరణి కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ అంశాలపై చర్చించేందుకు, భవిష్యత్ కార్యాచరణ ప్రకటించేందుకు రాబోయే రోజుల్లో హైదరాబాద్ నగర నడి బొడ్డులో లంబాడీ సంఘాలు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాలు, యువజన నాయకులతో విస్తృత స్థాయి ఆత్మగౌరవ సమావేశాన్ని నిర్వహించుటకు సంశీద్ధులావ్ తాము . ఈ రాష్ట్ర ప్రభుత్వం పై మా జాతి పైజరుపుతున్న దాడులను తిప్పికొడతాము.. ఇకనుంచి రాబోయే ఎన్నిక ఏదైన సరే మా జాతి బిడ్డలము కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పుతాము అనేది గ్రహించుకోవాలి కాంగ్రెస్ పార్టీ నాయకులు ..కాంగ్రెస్ పార్టీ బంజారా ప్రజల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరి లంబాడి ఉద్యోగస్తులపై చేస్తున్న దాడులను ఆపివేయకుంటే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ నుండి బంగాళాఖాతంలో పాతేస్తామని హెచ్చరించారు ..

## లెజెండరీ దర్శకుడు భారతీరాజా మృతి భారతీయ సినీ పరిశ్రమకు తీరని లోటు

**జనసైన్యం సిటి**



భారతీయ చలనచిత్ర రంగంలో గ్రామీణ జీవితాన్ని సహజత్వంతో వెండితెరపై ఆవిష్కరించి, కోట్లాది మంది ప్రేక్షకుల మనసులను గెలుచుకున్న ప్రముఖ దర్శకుడు, నటుడు, రచయిత భారతీరాజా మృతిపట్ల భారతీయ నవజీవన్ పార్టీ (BNJూ) వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ శ్రీసన్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీరాజా మరణం భారతీయ సినీ పరిశ్రమకు, ముఖ్యంగా దక్షిణ భారత చిత్రసీమకు తీరని లోటని అన్నారు. గ్రామీణ నేపథ్య కథలను అత్యంత సహజంగా, మానవీయ విలువలతో ముడిపెట్టి ప్రేక్షకుల హృదయాలను హత్తుకునేలా చిత్రాలను రూపొందించడం ద్వారా భారతీరాజా ఒక ప్రత్యేక శైలిని సృష్టించారని కొనియాడారు. "16 వయతినిలే", "ముధల్ మరియాద్రై", "కడలోర కవిత్రైగల్", "కరుత్తమ్మ", "అలైగళ్ ఓయివతిల్లై" వంటి చిత్రాలు భారతీయ సినీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన పేర్కొన్నారు. దర్శకుడిగా మాత్రమే కాకుండా నటుడిగా, రచయితగా కూడా భారతీరాజా అందించిన సేవలు భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. సినిమాను కేవలం వినోద మాధ్యమంగా కాకుండా సమాజాన్ని ప్రతిబింబించే శక్తివంతమైన సాధనంగా మలిచిన అరుదైన సృజనకర్తల్లో భారతీరాజా ఒకరని శ్రీసన్ పేర్కొన్నారు. ఆయన చిత్రాలు గ్రామీణ సంస్కృతి, మానవ సంబంధాలు, సామాజిక విలువలను ప్రతిబింబిస్తూ తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. భారతీరాజా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు, సినీ పరిశ్రమకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భారతీయ నవజీవన్ పార్టీ (BNJP) తరపున బండి శ్రీనివాస్ శ్రీసన్ ఆకాంక్షించారు.

# బాల్యాన్ని ఇటుక బట్టీల్లో కాల్చేయవద్దు !

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

(12 జూన్ "ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం" సందర్భంగా)

అంతర్జాతీయ కార్మిక సంస్థ నిర్వచనం ప్రకారం,



బాలల్ని ఉపాధులు లేదా ఉద్యోగాల ఉచ్చులో బంధించి వారి బాల్యాన్ని, శక్తియుక్తులను, గౌరవాన్ని, సంపూర్ణ ఎదుగుదలను, శారీరక మానసిక ఆరోగ్యాన్ని హరింపజేసే లేదా నలిపి వేసే ప్రయత్నాలను బాల కార్మిక వ్యవస్థ అని అంటాం. అంతర్జాతీయ, జాతీయ చట్టాలు, నియమనిబంధనలకు వ్యతిరేకంగా పిల్లలను (5 నుంచి 17 ఏండ్ల లోపు) కార్మికులుగా మార్చి వారి బంగారు భవితను బుగ్గిపాలు చేయడాన్ని బాల కార్మిక దురాచారం అని అర్థం చేసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా నేటికీ 160 మిలియన్ల బాల కార్మికుల బతుకులు ఉపాధుల పేరుతో బుగ్గిపాలు అవుతున్నాయి. వీరిలో వయస్సు 5 - 11 ఏండ్ల లోపు ఉన్న బాలలు 48 శాతం, 12 - 14 ఏండ్ల వారు 28 శాతం, 15 - 17 ఏండ్ల లోపు పిల్లలు 24 శాతం ఉండడం గమనించారు. ఆఫ్రికాలో 20 శాతం బాలలు, ఏసియా పసిఫిక్‌లో 7 శాతం, అమెరికన్లు 11 శాతం, యూరోప్-సెంట్రల్ ఆసియాలో 4 శాతం, అరబ్ ప్రాంతాల్లో 3 శాతం బాల కార్మికులు నమోదు అవుతున్నారు. ప్రపంచ బాల కార్మికుల్లో దాదాపు 56 శాతం మధ్య ఆదాయ దేశాల్లోనే ఉండడం ఆశ్చర్యంగా ఉన్నది.

### భారతంలో బాల కార్మిక దురాచారం:

బాల కార్మిక వ్యవస్థను రూపు మాపడంలో భారత్ కొంత ప్రగతిని సాధించినప్పటికీ మరింత దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరం ఏర్పడుతున్నది. 2011 వివరాల ప్రకారం, 5 - 14 ఏండ్ల లోపు బాల కార్మికులు 43.53 లక్షల ఉన్నారని, 2001లో వీరి సంఖ్య 1.26 కోట్లు ఉండేదని గమనించాలి. పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక-ఆర్థిక సమస్యలతో బాల కార్మిక వ్యవస్థ ప్రధానంగా ముడిపడి ఉంటుంది. భారత బాల కార్మికులు అధికంగా వ్యవసాయం, నిర్మాణ రంగం, ఇటుక బట్టీలు, బాణాసంచా తయారీ కేంద్రాలు, కార్పెట్ పరిశ్రమ, మైనింగ్, రెస్టారెంట్లు లాంటి రంగాల్లో మగ్గుతున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం 14 ఏండ్ల లోపు పిల్లలను చట్టవ్యతిరేకంగా పనిలో పెట్టుకోవడం లేదా ప్రమాదకర పరిస్థితుల్లో బతుకులను గడపడం చట్టవ్యతిరేకమని తెలుపుతున్నది. బాల కార్మిక దురాచారాన్ని రూపుమాపడానికి 1986 బాల కార్మిక చట్టం, 2017 బాల కార్మిక చట్ట సవరణ, 1987లో బాల కార్మికుల జాతీయ పాలసీ లాంటివని తేవడం, అమలు పరచడం జరుగుతున్నది.

### ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం-2026:

ఐరాస-అంతర్జాతీయ కార్మిక సంస్థ(ఐఎల్ఓ)-యూనిసెఫ్ సంయుక్త చొరవతో ప్రతి ఏట 12 జూన్‌న "ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం ( వరల్డ్ డే అగెనిస్ట్ చైల్డ్ లేబర్)"ను పాటించడం ఆనవాయితీగా మారింది. ఈ వేదికగా బాల కార్మిక దురాచారాన్ని కట్టడి చేయడం, అవగాహన కల్పించడం, కఠినంగా చట్టాలు అమలు చేయడం, బాలలకు/కుటుంబాలకు సరైన సహాయాలు అందించడం లాంటివి జరుగుతున్నాయి. 2026 ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం ఇతివృత్తంగా "బాలకార్మిక వ్యవస్థకు రెడ్ కార్పెట్ : బాలలకు న్యాయమైన ఆట, పెద్దలకు గౌరవప్రదమైన పని" అనబడే అంశాన్ని తీసుకున్నారు. బాలలు చదువుకోవడం, ఆడు కోవడం, సురక్షిత బాల్యం కొనసాగడానికి మాత్రమే అవకాశం కల్పించాలని కుటుంబ పెద్దలు తెలుసుకోవాలి. పిల్లల శ్రమను దోపిడీ చేయడం, చిన్నారి చేతులకు/దేహానికి/మనస్సుకు గాయాలు చేయడం, బాలల బంగారు భవిష్యత్తును ఆదిలోనే తుంచేయడం అమానవీయం, ఆక్షేపణీయం అని నినదించాలి.

### బాల కార్మిక దురాచార నిర్మూలనకు సవాళ్లు:

బాల కార్మిక దురాచార నిర్మూలనకు సవాళ్లుగా పేదరికం, నిరక్షరాస్యత, తల్లితండ్రుల నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులు, విద్యకు దూరంగా ఉండడం, సామాజిక కట్టుబాట్లు, చట్టాల అమలులో నిర్లక్ష్యం, సామాజిక అంగీకారం, ప్రలోభ యాజమాన్యాలు, అవగాహన లోపం, పౌర సమాజ నిశ్శబ్దం లాంటివి అడ్డుగా నిలుస్తున్నాయి. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడానికి తీసుకోవలసా చర్యల్లో పేదరిక నిర్మూలన, తల్లితండ్రులకు ఉద్యోగ ఉపాధుల కల్పన, పాఠశాలల అందుబాటు, అక్షరాస్యత/అవగాహన పెంచడం, సామాజిక భద్రత కల్పించడం, ప్రభుత్వాలు/పౌర సమాజం/అంతర్జాతీయ సంస్థల సమైక్య కృషి, విద్యపై పెట్టుబడులు పెంచడం, నైపుణ్యాల వృద్ధి, వయోజనులకు ఉద్యోగ కల్పన లాంటివి నిత్యం కొనసాగాలి.

బాలల ఆరోగ్య సంరక్షణ, పిల్లల గౌరవాన్ని కాపాడడం, విద్య అవకాశాలు కల్పన, ఆటపాటల కొనసాగింపుకు గట్టి కృషి జరగాలి. ప్రమాదకర పరిస్థితుల్లో పని చేస్తున్న బాలల మనసులకు పడుతున్న తూట్లు, విరుగుతున్న ఎముకలు, శ్వాస ఇబ్బందులు, శారీరక గాయాలు, విష రసాయనాల దుష్ప్రభావాలు, ఆందోళనలు, మానసిక ఒత్తిడి, భావోద్వేగ సమస్యలు, సామాజిక-శారీరక-మానసిక ఎదుగుదల సమస్యలు, చిన్నారుల శ్రమ దోపిడీ లాంటివి బాల్యాన్ని చిదిమేయడం నేటి డిజిటల్ యుగంలో సహితం జరగడం సోచనీయం. ఇప్పటికైనా బాల కార్మిక దురాచారాన్ని ప్రపంచం నుంచి పాతాళానికి తరిమేద్దాం, బాలలకు పూర్తి స్వేచ్ఛనిద్దాం.

## ముగిసిన ఐవిఎఫ్ పిద్దార్ధ నరేన్ క్రికెట్ అకాడమీ సమ్మర్ క్యాంప్

**జనసైన్యం సిటి**



సీతారాంపూర్ లో ని ఐ వి హై ఇంటర్నేషనల్ (సి బి ఎస్ ఈ ) పాఠశాలలో , భగత్ నగర్ లో ని సిద్ధార్థ పాఠశాలలో నిర్వహించిన సమ్మర్ క్రికెట్ క్యాంప్ బుధవారం ముగిసింది . ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు పసుల మహేష్ , ప్రిన్సిపల్ లలిత మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులు సద్వినియోగం చేసుకునేలా పాఠశాలలో సమ్మర్ క్యాంపు ప్రారంభించామని , విద్యార్థులు కేవలం విద్యకే పరిమితం కాకుండా పలు రంగాలలో రాణించడం ద్వారా వారిలో మానసిక ఎదుగుదల పెరుగుతుందని వా రు పేర్కొన్నారు . దాదాపు 100 మందికి పైగా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని ఉత్సాహంగా క్రికెట్ ఆడారని వారు తెలిపారు .పాల్గొన్న విద్యార్థులకు పాఠశాల యజమాన్యం సర్టిఫికెట్లు , జ్ఞాపికలను అందజేశారు . ఈ క్యాంపులో పాల్గొన్న క్రికెట్ కోచ్ నరేన్ , శివ , ప్రదీప్ , PET సుశీల్ , రాకేష్ , మహమ్మద్ ఖాసిమ్ , తదితరులు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు..



# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త




బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును

బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్

9246966660



## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి

రాత్రి 10 గంటల వరకు







మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం

# యోగ ఆరోగ్య సంజీవని



శరీర

అమృత

మనసుల బంధం యోగం
నిత్యం చేస్తే తీరును రోగం
ప్రాణాయామపు శ్వాసల వేగం
అందించునులే కొండంత బలం
ఆసనములతో కాయముకరుగును
ఆందోళనలన్నీ దూరం జరుగును
శ్వాసపై ధ్యాసతో మనో స్థిరత్వం
సిద్ధించును
ధ్యానం మెదడుకు చోదక శక్తి
జ్ఞాపక శక్తి సామర్థ్యాలు
ఉత్తేజితమై నిర్మలత్వం
నిర్మాణమై చైతన్యం జనిస్తుంది
ఆరోగ్యపు బాటలోముందుకు
సాగుదాం ఆరోగ్యభారత్ ను
నిర్మిద్దాం
నిత్య సూర్యనమస్కారాల
సాధన తోడుగా
ఆలస్యం వదిలి సాగాలి
యోగాలో ముందుగా
రక్త ప్రసరణ సాగును చక్కగా
కండరాలన్నీ కదులును మెత్తగా
నరముల బలహీనత తగ్గును
నిశ్చలతత్వం చెంతకు చేరును
ఆయుషును పెంచే అమృత
యోగం శరీర ఆకృతికి
ఆనందాన్నిచే అద్భుత మార్గం
యోగ ధ్యానంతోఒత్తిడి
మాయం మనోల్లాసం
వికసిస్తుంది
యోగ సాధనతో శరీర
మానసిక ఉత్సాహం
ఉల్లాసం ఉరకలు వేస్తుంది
ఉదయం యోగ జగతికి

కావ్యం కావాలి
ప్రతిఇంటా యోగా ధ్యానం
నిత్య కృత్యం కావాలి
2026 అంతర్జాతీయ
యోగ దినోత్సవం థీమ్
ఆరోగ్యకరమైన వృద్ధాప్యం
కోసం యోగా
వయసుపై బడిన లొంగని
ధీరత్వం అందించును
మనకు యోగామృతం
ఆరోగ్యకరమైన వృద్ధాప్యమే
ఈ ఏటి నినాదం
నిత్య సాధనతో లభించును
నవయవ్వన ఉత్తేజం
జూన్ ఇరవైఒక్కటవ తేదీన
ప్రపంచమంతా ఒక్కటైనవేళ
అంతర్జాతీయ యోగా దినోత్సవం
మన భారతీయ సంస్కృతి
వైభవాన్ని వసుధైక కుటుంబకం
భావాన్ని విశ్వ వ్యాప్తంచేద్దాం
విశ్వమంతా యోగ నినాదం
జీవన విధానమై అందించును
మానవాళికి ఆరోగ్యం
జాతి మతబేధాలన్నీ మరిచి
సాగుదాం యోగ బాటలో
అందరికి ఆరోగ్యం అందించే
యోగ ధ్యానమే జీవనశైలిగా
ముందుకు సాగుదాం
యోగ ధ్యాన యజ్ఞంలో
భాగస్వాములమై
ఆరోగ్య భారత్ ను
ఆవిష్కరిద్దాం.

నేదునూరి కనకయ్య

# ఎద్దు స్థానంలో మహిళ



**జనసైన్యం సిటి**

దేశం అభివృద్ధి వైపు నడిపించాం.. సుపరిపాలన అని చెప్పే పాలకులు పేద రైతుల కష్టాలు తెలుసుకోవాలంటే గ్రామాల్లో పర్యటించాలి. రైతులు ఎలా బ్రతుకుతున్నారో క్షేత్ర స్థాయిలో గమనించాలి...మహారాష్ట్రలోని లాతూర్ జిల్లా బంబాలి గ్రామంలో పేద రైతు కాశీనాథ్ గైక్వాడ్, పిడుగుపాటుతో చనిపోయిన ఎద్దు స్థానంలో తన భార్యను నాగలికి కట్టి పొలం దున్నడం మన దేశ అభివృద్ధి ఎలా ఉందో చెబుతుంది..

## ఫోర్ లేన్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**జనసైన్యం సిటి**



హుస్నాబాద్ నుండి కరీంనగర్ వెళ్లే కొత్తపల్లి రాజీవ్ రహదారి వరకు నిర్మితమవుతున్న ఫోర్ లేన్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్.రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ పోల్స్ తొలగించి వాటి స్థానం లో నిర్మిస్తున్న విద్యుత్ టవర్స్ పనులను పరిశీలించారు..విద్యుత్ తీగల స్తంభాల తొలగింపు పై సిబ్బంది తో మాట్లాడి పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు .అనంతరం రహదారి విస్తరణ లో భాగంగా కొండాపూర్ గ్రామ శివారుల్లో నిర్మితమవుతున్న కల్వర్టులను పరిశీలించారు..రోడ్డు విస్తరణ లో పెండింగ్ లో ఉన్న కల్వర్టులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు.హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం ప్యాకేజీ 1,2 కింద 163.20 కోట్లు మంజూరు చేసింది .కొత్తపల్లి నుండి సందరగిరి 10 కిమీ రోడ్డు విస్తరణకు ప్యాకేజీ -1 కింద 86 కోట్లు మంజూరు చేసింది .. సుదరగిరి నుండి హుస్నాబాద్ కి ప్యాకేజీ 2 కింద 77.20 కోట్లు మంజూరు చేసింది.

## ముదిరాజులను నమ్మించ్చి మోసం చేసిన రేవంత్ రెడ్డి!



**జనసైన్యం సిటి**

తెలంగాణ ముఖ్యమంత్రి ముదిరాజులకు ఇచ్చిన హామీని మరిచి తన పాలన చేసుకుంటున్నాడని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు.ముదిరాజ్ హక్కుల సాధన సమితి మెదక్ జిల్లా అధ్యక్షునిగా పిట్ల సాయిబాబా ముదిరాజ్ గారిని నియమించిన సందర్భంగా తూప్రాన్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల సుధాకర్, ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర కోశాధికారి సుతారి రాజు, ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షులు పడిగే ప్రశాంతులతో కలిసి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ గారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పీసీసీ అధ్యక్షునిగా రేవంత్ రెడ్డి కామారెడ్డిలో నిర్వహించిన బీసీ సదస్సులో ముదిరాజ్ జాతిని బీసీ డీ నుండి బిసి ఏలోకి మారుస్తానని జీవో 15 అమలు చేసి ముదిరాజులకు న్యాయం చేస్తానని నమ్మ పలికి ఓట్లు వేసుకొని సీట్లు దండుకొని ముఖ్యమంత్రి కూర్చినెక్కినాక ముదిరాజ్ జాతిని విస్మరిస్తూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన ముదిరాజ్ అంశాన్ని పక్కన పెట్టి ముదిరాజులకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు తెలంగాణలో ముదిరాజులకు మత్స్య శాఖలో నూతన సొసైటీలు ఇవ్వకుండా సభ్యత్వాలు ఇవ్వకుండా అనేక జిల్లాలలో అధికారులు ఇబ్బందులకు గురిచేస్తూ ఉంటే ప్రభుత్వం కనీస ఆలోచన కూడా చేయకుండా ఉండడం బాధాకరమని అన్నారు అనేక జిల్లాలలో ముదిరాజులు ఇప్పటికీ కూడా దుర్భారమైన జీవితాన్ని గడుపుతున్నారని తినడానికి తిండి కూడా లేని ముదిరాజ్ కుటుంబాలు 80 శాతం ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.
ఇట్టి కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లెల్ల సుధాకర్ ముదిరాజ్, సుతారి రాజు ముదిరాజ్, పడిగే ప్రశాంత్ ముదిరాజ్, పిట్ల సాయిబాబా ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, జనార్దన్ ముదిరాజ్, స్వామి ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## ఎస్.ఆర్.ఆర్ కళాశాలలో జర్నలిజం మెటీరియల్ పుస్తకం ఆవిష్కరణ

**జనసైన్యం సిటి**



స్థానిక శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల కరీంనగర్ లో నేడు కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ గారి చేతుల మీదుగా జర్నలిజం మెటీరియల్ ను ఆవిష్కరించారు. విద్యార్థులకు పంపిణీ చేసారు. కళాశాలలోని జర్నలిజం సర్టిఫికెట్ కోర్స్ కు సంబంధించిన మెటీరియల్ ను తెలుగు విభాగం రూపొందించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ మెటీరియల్ చాలా ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షులు డా. బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలుగు విభాగం అధ్యాపకులు 28వ జర్నలిజం సర్టిఫికెట్ కోర్స్ విద్యార్థులకు అన్ని పేపర్లకు సంబంధించిన మెటీరియల్ సంకలనాన్ని పుస్తక రూపంలో రూపొందించి అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డా. సురేందర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా.మల్లారపు శ్రీనివాస్ రెడ్డి, తెలుగు అధ్యాపకులు బూర్ల వేంకటేశ్వర్లు, డా. డి. ప్రకాశ్, డా. పాత అశోక్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నెహ్రూ పదవీ కాలాన్ని అధిగమించిన - మోదీ పాలన



డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్.

భారతదేశ రాజకీయ చరిత్రలో కొంతమంది నాయకులు తమ కాలాన్ని మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తు దిశను కూడా ప్రభావితం చేస్తారు. స్వాతంత్ర్యానంతర భారతదేశాన్ని నిర్మించిన ప్రధాన శిల్పిగా జవహర్‌లాల్ నెహ్రూ నిలిస్తే, 21వ శతాబ్దంలో భారత రాజకీయాలను పునర్నిర్వచించిన నాయకుడిగా నరేంద్ర మోదీ నిలిచారు. ఈ ఇద్దరిని కేవలం వ్యక్తులుగా పోల్చడం కంటే, వారు ప్రతినిధ్యం వహించిన రెండు భిన్న రాజకీయ తత్వాలను, రెండు అభివృద్ధి నమూనాలను, రెండు భారతదేశాల కలలను పోల్చడం మరింత సముచితం.

నెహ్రూ భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న నాయకుడు. అనేక సంవత్సరాలు బ్రిటిష్ జైళ్లలో గడిపాడు. సంపన్న కుటుంబంలో జన్మించినప్పటికీ తన జీవితాన్ని జాతీయ ఉద్యమానికి అంకితం చేశాడు. స్వాతంత్ర్యం కోసం కుటుంబ సభ్యులు కూడా త్యాగాలు చేశారు. మరోవైపు మోదీ స్వాతంత్ర్యోద్యమ తరానికి చెందినవాడు కాదు. ఆయన ఎదుగుదల స్వాతంత్ర్యానంతర భారతదేశ రాజకీయ పరిణామాల్లో జరిగింది. అందువల్ల ఇద్దరి చారిత్రక నేపథ్యాలే పూర్తిగా భిన్నమైనవి.

విద్యాపరంగా చూస్తే నెహ్రూ ప్రపంచస్థాయి విద్యను అభ్యసించాడు.ట్రినిటీ కాలేజీ,ఇన్నర్ టెంపుల్ లో చదువుకున్నాడు. చరిత్ర, రాజకీయాలు, విజ్ఞానం, అంతర్జాతీయ సంబంధాలపై లోతైన అవగాహన కలిగి ఉండేవాడు. "ది డిస్కవరీ ఆఫ్ ఇండియా", "గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ " వంటి సుప్రసిద్ధ రచనలు ఆయన మేధోసంపత్తికి నిదర్శనాలు. మోదీ కూడా రాజకీయంగా విజయవంతమైన నాయకుడే అయినప్పటికీ, నెహ్రూ స్థాయిలో రచయితగా, చరిత్రకారుడిగా లేదా సిద్ధాంతకర్తగా గుర్తింపు పొందలేదు. ఆయన బలం మేధో రచనలలో కాకుండా ప్రజా కమ్యూనికేషన్, ఎన్నికల నిర్వహణ, రాజకీయ వ్యూహాలలో కనిపిస్తుంది.

భారతదేశ నిర్మాణ దృక్పథంలో ఇద్దరి మధ్య అత్యంత స్పష్టమైన వ్యత్యాసం కనిపిస్తుంది. నెహ్రూ లౌకికవాదాన్ని భారత రాజ్య నిర్మాణానికి మూల సూత్రంగా భావించాడు. మతం వ్యక్తిగత విశ్వాసం మాత్రమే కావాలని, ప్రభుత్వం అన్ని మతాల పట్ల సమదూరంలో ఉండాలని నమ్మాడు. మోదీ నాయకత్వంలోని రాజకీయ ధోరణి మాత్రం హిందూ జాతీయవాదాన్ని మరింత బలంగా ముందుకు తీసుకువచ్చిందని విమర్శకులు వాదిస్తారు. అదే సమయంలో ఆయన మద్దతుదారులు దీనిని సాంస్కృతిక పునరుజ్జీవనంగా అభివర్ణిస్తారు. ఈ అంశమే నేటి భారత రాజకీయాల్లో ప్రధాన సిద్ధాంతపరమైన విభజన రేఖగా మారింది.

ఆర్థిక రంగంలో నెహ్రూ "మిశ్రమ ఆర్థిక వ్యవస్థ"ను ఎంచుకున్నాడు. భారీ ప్రభుత్వ రంగ పరిశ్రమలు, ఉక్కు కర్మాగారాలు, ఆనకట్టలు, శాస్త్రీయ పరిశోధనా సంస్థలు, ఉన్నత విద్యా సంస్థల నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చాడు. ఐఐటీ,ఏఐఐఎంఎస్, కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ వంటి సంస్థలు ఆయన దృష్టికి ప్రతీకలు. "ఆధునిక భారత దేవాలయాలు"గా ఆయన ఆనకట్టలను అభివర్ణించాడు.

మోదీ కాలంలో ప్రభుత్వ రంగం కంటే ప్రైవేట్ పెట్టుబడులకు ఎక్కువ ప్రాధాన్యం లభించింది. మౌలిక వసతులు, డిజిటల్ సేవలు, హైవేలు, విమానాశ్రయాల విస్తరణ, డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహం వంటి అంశాలు ముందుకు వచ్చాయి. అయితే విమర్శకులు పెరుగుతున్న అసమానతలు, కార్పొరేట్ కేంద్రీకరణ, ప్రభుత్వ ఆస్తుల ప్రైవేటీకరణపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

విదేశాంగ విధానంలో నెహ్రూ ప్రపంచ రాజకీయాల్లో స్వతంత్ర స్థానాన్ని నిర్మించడానికి ప్రయత్నించాడు.అలీన విధానం రూపకల్పనలో కీలక పాత్ర పోషించాడు. అమెరికా లేదా సోవియట్ శిబిరాలకు పూర్తిగా అనుకూలంగా మారకుండా భారత స్వతంత్ర విదేశాంగాన్ని నిర్మించాలనుకున్నాడు. మోదీ కాలంలో విదేశాంగం మరింత వ్యక్తి-కేంద్రిత ప్రచారాన్ని పొందింది. ప్రపంచ వేదికలపై భారత దృశ్యమానత పెరిగిందని ఆయన అనుచరులు చెబుతారు. అయితే పొరుగు దేశాలతో సంబంధాలు, చైనా సరిహద్దు ఉద్రిక్తతలు, దక్షిణాసియాలో ప్రభావం వంటి అంశాలపై విమర్శలు కూడా ఉన్నాయి.

ఫెడరలిజం విషయంలో నెహ్రూ బలమైన కేంద్రాన్ని సమర్థించినప్పటికీ రాష్ట్రాల భాషా ఆకాంక్షలను గుర్తించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు మార్గం సుగమం చేశాడు. ప్రస్తుతం కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై అనేక రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం అధిక కేంద్రీకరణ వైపు వెళ్తోందని ఆరోపిస్తున్నాయి. జీఎస్టీ నిధులు, గవర్నర్ల పాత్ర, కేంద్ర దర్యాప్తు సంస్థల వినియోగం వంటి అంశాలు ఈ చర్చలకు కారణమవుతున్నాయి.

ప్రజాస్వామ్య సంస్కృతి విషయంలో నెహ్రూ తనపై తీవ్ర విమర్శలు చేసిన పత్రికలను కూడా సహించేవాడని చరిత్రకారులు పేర్కొంటారు. పార్లమెంట్ చర్చలకు ఆయన ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవాడు. మోదీ పాలనలో ఎన్నికల విజయాలు అసాధారణంగా ఉన్నప్పటికీ, మీడియా స్వేచ్ఛ, పౌర సమాజ సంస్థలపై ఒత్తిడి, విభిన్నాభిప్రాయాల పట్ల ప్రభుత్వ వైఖరిపై విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఆయన మద్దతుదారులు అవినీతి నిరోధం, పరిపాలనా సామర్థ్యం, సంక్షేమ పథకాల అమలును ప్రస్తావిస్తారు.

నిరుద్యోగం, రూపాయి విలువ పతనం, ధరల పెరుగుదల వంటి సమస్యలు నేటి భారతదేశం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లు. వీటి గురించి విమర్శలు ఉన్నప్పటికీ, వాటికి ఒకే వ్యక్తిని పూర్తిగా బాధ్యుడిగా పేర్కొనడం కంటే ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, దేశీయ విధానాలు, జనాభా ఒత్తిళ్లు వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పుడు దేశ ప్రజల ముందు ఒక గొప్ప వాగ్దానం ఉంచబడింది. అవినీతి రహిత పాలన, ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం, నల్లధనాన్ని వెలికితీయడం, చిన్న ప్రభుత్వంతో సమర్థవంతమైన పరిపాలన, ప్రపంచ వేదికపై భారత ప్రతిష్ఠను పెంచడం వంటి అనేక హామీలు ప్రజల్లో ఆశలను రేకెత్తించాయి. వరుసగా మూడు సార్లు అధికారంలోకి రావడం, జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగడం మోదీ రాజకీయ విజయంగా నిలిచినప్పటికీ, ఈ 12 ఏళ్ల పాలనను పరిశీలించినప్పుడు ప్రచారం ఒకవైపు, ఆచరణ మరోవైపు నడిచిన విరుద్ధ దృశ్యం కనిపిస్తోంది అని విమర్శకుల అభిప్రాయం.

భారతదేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ప్రభుత్వం తరచూ ప్రకటిస్తోంది. జీడీపీ పరిమాణం కూడా పెరిగింది. డిజిటల్ చెల్లింపులు విస్తరించాయి. మౌలిక సదుపాయాల నిర్మాణం వేగవంతమైంది. జాతీయ రహదారులు, విమానాశ్రయాలు, రైల్వే ఆధునికీకరణ వంటి రంగాల్లో పెట్టుబడులు పెరిగాయి. అయితే ఈ అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు సమానంగా చేరాయా ? అనే ప్రశ్న మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.



ఆర్థిక వృద్ధి గణాంకాలు మెరుగ్గా కనిపిస్తున్నప్పటికీ, నిరుద్యోగం, అసమానతలు, రైతుల సంక్షోభం, పెరుగుతున్న జీవన వ్యయం వంటి సమస్యలు కోట్లాది ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి.

ఉద్యోగాల అంశం బీజేపీ పాలనకు అతిపెద్ద సవాలుగా మారింది. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని చెప్పినా, దేశంలో యువ నిరుద్యోగం ఆందోళనకర స్థాయిలో కొనసాగుతోంది. డిగ్రీలు, సాంకేతిక అర్హతలు కలిగిన యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం లక్షల సంఖ్యలో పోటీ పడుతున్నారు. చిన్న ఉద్యోగాలకు కూడా వేలాది మంది అభ్యర్థులు దరఖాస్తు చేస్తున్న దృశ్యాలు తరచూ కనిపిస్తున్నాయి. అనేక నియామక పరీక్షలు రద్దు కావడం, పేపర్ లీకేజీలు జరగడం యువతలో నిరాశను పెంచాయి. ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశంగా భారత్‌కు ఇది ఒక తీవ్రమైన సామాజిక, ఆర్థిక సవాలు.

2016లో తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయం స్వాతంత్ర్యానంతర భారత ఆర్థిక చరిత్రలో అత్యంత వివాదాస్పద నిర్ణయాలలో ఒకటిగా నిలిచింది. నల్లధనాన్ని నిర్మూలించడం, నకిలీ కరెన్సీని అరికట్టడం, ఉగ్రవాద నిధులను నిలువరించడం లక్ష్యాలుగా ప్రకటించబడినా, అనంతరం దాదాపు మొత్తం రద్దు చేసిన కరెన్సీ తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థలోకి రావడం వల్ల ఆ లక్ష్యాలు ఎంతవరకు సాధ్యమయ్యాయనే సందేహాలు వ్యక్తమయ్యాయి. ఈ సమయంలో చిన్న వ్యాపారాలు, అసంఘటిత రంగం, రోజువారీ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆర్థిక కార్యకలాపాలపై దీని ప్రభావం దీర్ఘకాలం కొనసాగింది.

అదేవిధంగా వస్తు సేవల పన్ను (జీఎస్టీ) దేశవ్యాప్తంగా ఒకే పన్ను వ్యవస్థను తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టబడింది. దీర్ఘకాలంలో కొన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ, ప్రారంభ దశలో చిన్న వ్యాపారులు, మధ్యతరగతి వ్యాపార వర్గాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. తరచూ మారే నిబంధనలు, సంక్లిష్టమైన విధానాలు చిన్న వ్యాపారాలపై అదనపు భారం మోపాయి.

వ్యవసాయ రంగంలో కూడా అనేక ప్రశ్నలు తలెత్తాయి. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రకటించినప్పటికీ, రైతుల ఆదాయంలో ఆశించిన స్థాయి పెరుగుదల కనిపించలేదు. ఉత్పత్తి వ్యయాలు పెరిగాయి. ఎరువులు, విత్తనాలు, డీజిల్ ధరలు రైతులపై భారం మోపాయి. మూడు వ్యవసాయ చట్టాలపై దేశవ్యాప్తంగా జరిగిన భారీ రైతు ఉద్యమం కేంద్ర ప్రభుత్వాన్ని వెనక్కి తగ్గేలా చేసింది. ఏడాదికిపైగా సాగిన ఆందోళనలు ప్రజాస్వామ్యంలో ప్రజల శక్తిని మరోసారి చాటిచెప్పాయి. అయితే ఆ రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేసినప్పటికీ రైతులకు న్యాయం జరగలేదు. స్వామినాథన్ కమిషన్ ఇచ్చిన సూచనల నివేదిక ప్రకారం ఒక్కటి కూడా అమలు కాలేదు.రైతులు సంవత్సర కాలం చేసినప్పటికీ రైతు ఉద్యమ డిమాండ్లను మోదీ ప్రభుత్వం నేటికి కూడా అమలు చేయలేదు.

సామాజిక రంగంలో మతపరమైన ధ్రువీకరణ, సంఘర్షణలు పెరిగాయి. దేశ అభివృద్ధి, ఉపాధి, విద్య, ఆరోగ్యం వంటి ప్రధాన సమస్యలపై చర్చ జరగాల్సిన సందర్భాల్లో మత, కుల, గుర్తింపు రాజకీయాలు ఎక్కువ ప్రాధాన్యం పొందాయి. సామాజిక మాధ్యమాలు, ఎన్నికల ప్రచారాలు, టెలివిజన్ చర్చలలో విభజనాత్మక, వికృత, విధ్వంసక రాజకీయాలకు అధిక స్థానం లభించడం ప్రజాస్వామ్య సంభాషణ నాణ్యతను దెబ్బతీసింది.

ప్రజాస్వామ్య సంస్థల స్వతంత్రతపై కూడా అనేక ప్రశ్నలు వచ్చాయి. ఎన్నికల సంఘం, దర్యాప్తు సంస్థలు, విశ్వవిద్యాలయాలు, మీడియా వంటి సంస్థలపై రాజకీయ ప్రభావం పెరిగిందని ప్రతిపక్షాలు, పౌర సమాజ సంస్థలు విమర్శిస్తున్నాయి. సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఆదాయపు పన్ను శాఖల చర్యలు తరచుగా రాజకీయ వివాదాలకు దారి తీశాయి. ప్రతిపక్ష నాయకులపై విచారణలు వేగంగా సాగుతుండగా, అధికార పక్షంతో సన్నిహితంగా ఉన్న వారిపై అదే స్థాయి చర్యలు కనిపించడం లేదని విమర్శకులు పేర్కొంటున్నారు.

మీడియా స్వేచ్ఛ విషయంలో కూడా భారత్ అంతర్జాతీయ సూచీలలో వెనుకబడింది. జర్నలిస్టులపై కేసులు, అరెస్టులు, ఒత్తిళ్లు పెరిగాయనే ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే స్వరాలు దేశద్రోహం, జాతీయ భద్రత వంటి అంశాలతో ముడిపెట్టబడుతున్నాయని విమర్శలు ఉన్నాయి. ప్రజాస్వామ్యంలో విమర్శలను అంగీకరించే సంస్కృతి బలహీనపడితే అది వ్యవస్థకే ప్రమాదమని అనేక మేధావులు హెచ్చరిస్తున్నారు.

విదేశాంగ విధానంలో మోదీ వ్యక్తిగత చురుకుదనం ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. అనేక దేశాల పర్యటనలు, ప్రవాస భారతీయులతో సమావేశాలు, అంతర్జాతీయ వేదికలపై చురుకైన భాగస్వామ్యం భారత ప్రతిష్ఠను పెంచిన అంశాలుగా ప్రభుత్వం పేర్కొంటోంది. అయితే మరోవైపు పొరుగు దేశాలతో సంబంధాలు సంక్లిష్టమయ్యాయని విమర్శకులు వాదిస్తున్నారు. చైనా సరిహద్దు వివాదాలు, పాకిస్తాన్, బంగ్లాదేశ్ తో ఉద్రిక్తతలు, దక్షిణాసియా ప్రాంతీయ సహకార వ్యవస్థ బలహీనపడటం వంటి అంశాలు చర్చకు వస్తున్నాయి. విదేశాంగ విధానంలో ప్రచారానికి లభించిన ప్రాధాన్యం వ్యూహాత్మక ఫలితాల్లో పూర్తిగా ప్రతిబింబించలేదని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఆర్థిక అసమానతల పెరుగుదల కూడా ఈ కాలంలో ప్రధాన చర్చాంశంగా మారింది. దేశ సంపదలో అధిక భాగం కొద్దిమంది సంపన్నుల చేతుల్లో కేంద్రీకృతమవుతోందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఒకవైపు ప్రపంచ స్థాయి సంపన్నుల జాబితాలో భారతీయ బిలియనీర్లు స్థానం సంపాదిస్తుండగా, మరోవైపు కోట్లాది మంది ప్రజలు ఆరోగ్యం, విద్య, పోషకాహారం వంటి మౌలిక అవసరాల కోసం పోరాడుతున్నారు. అభివృద్ధి ఫలాలు సమానంగా పంచబడకపోతే ఆర్థిక వృద్ధి గణాంకాలు మాత్రమే సమాజ ప్రగతికి ప్రమాణం కాలేవు.

కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రశంసలతో పాటు విమర్శలనూ ఎదుర్కొన్నాయి. వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద కార్యక్రమాలలో ఒకటిగా నిలిచింది. కానీ వలస కార్మికుల సంక్షోభం, ఆక్సిజన్ కొరత, ఆరోగ్య వ్యవస్థ బలహీనతలు పాలనా పరిమితులను బహిర్గతం చేశాయి. మహమ్మారి దేశంలోని ప్రజారోగ్య వ్యవస్థలో ఉన్న లోపాలను స్పష్టంగా చూపించింది.

ఇంతటి కాలం అధికారంలో కొనసాగిన తర్వాత ఏ ప్రభుత్వానికైనా ప్రజలు ఫలితాల ఆధారంగా తీర్పు ఇస్తారు. ప్రచారం, నినాదాలు, భారీ ఈవెంట్లు ఎన్నికల్లో ప్రయోజనం చేకూర్చవచ్చు. కానీ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం, ఉపాధి కల్పించడం, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం, ఆరోగ్యం-విద్య రంగాలను బలోపేతం చేయడం, ప్రజాస్వామ్య సంస్థల స్వతంత్రతను కాపాడడం వంటి అంశాలే పాలన యొక్క అసలు ప్రమాణాలు. గత 12 ఏళ్ల బీజేపీ పాలనలో కొన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి కనిపించినప్పటికీ, అనేక కీలక హామీలు అసంపూర్తిగా మిగిలిపోయాయి. అధికార కేంద్రీకరణ, వ్యక్తి ఆరాధన, ప్రచార రాజకీయాలు పెరిగిన కొద్దీ ప్రజాస్వామ్య విలువలు, సమగ్ర అభివృద్ధి, సామాజిక సామరస్యం వంటి అంశాలు వెనుకబడినట్లు కనిపిస్తున్నాయి.

చరిత్రలో ఏ నాయకుడినైనా, ఏ ప్రభుత్వాన్నైనా వారి ప్రసంగాలు ముఖ్యం కాదు. ప్రజల జీవితాల్లో సృష్టించిన గుణాత్మక జీవనంలో వచ్చిన మార్పులే ముఖ్యం. అదే ప్రమాణంతో చూసినప్పుడు, మోదీ యుగం భారత రాజకీయ చరిత్రలో అత్యంత శక్తివంతమైన ప్రచార యంత్రాంగాన్ని నిర్మించిన కాలంగా నిలిచినప్పటికీ, ఆ ప్రచారానికి సమానమైన స్థాయిలో సామాజిక న్యాయం, ఉపాధి విస్తరణ, ప్రజాస్వామ్య సంస్థల బలోపేతం, సమాన అభివృద్ధి సాధించగలిగిందా అనే ప్రశ్న మాత్రం ఇంకా సమాధానం కోసం ఎదురుచూస్తూనే ఉంది.

## ఉన్నత లక్ష్యాల సాధనకు క్రమశిక్షణ కలిగిన జీవనశైలి ప్రధానం



**జనసైన్యం సిటి**

తాను నిర్దిష్టంగా ఎంచుకున్న లక్ష్యాల సాధనకు వారి క్రమశిక్షణ కలిగిన జీవనశైలి దోహదపడుతుందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, కాలమిస్ట్, రచయిత, విశ్రాంత ప్రిన్సిపాల్, పూర్వ ఎన్‌సిసి కంపెనీ కమాండర్ లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రోజు తిమ్మపూర్ సమీప జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో జరుగుతున్న సంయుక్త వార్షిక శిక్షణా శిబిరంలో కెడెట్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో వ్యక్తిగత, కుటుంబ, వృత్తిపరమైన, సామాజిక బాధ్యతలు అనే నాలుగు ప్రధాన అంశాలు ఉంటాయని, వాటిని సక్రమంగా సమతుల్యంగా నిర్వహించిన వ్యక్తులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించి ఉన్నత స్థాయికి చేరుతారని అన్నారు. విద్యార్థుల జీవనశైలిలో ప్రతి రోజు 3 – 4 గంటల సమయం చదువుకు కేటాయించాలని సూచించారు. వేకువనే నిద్ర లేవడం, సాయంత్రం తొందరగా నిద్ర పోవడం వల్ల ఉత్తమ ఫలితాలు వస్తాయని తెలిపారు. మనలోని బలాలను, బలహీనతలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠ్యాంశాల్లో జ్ఞానంతో పాటు సాంకేతిక, వ్యక్తిగత నైపుణ్యాలు నేర్చుకోవాలని చెప్పారు. నైపుణ్యాలు కొరవడిన మార్కులు నిష్ప్రయోజనం అని తెలిపారు. మంచి అలవాట్లు, వివేక సంపద, సంస్కారం, వినయ విధేయతలు, సత్ప్రవర్తన లాంటి సుగుణాలు మనకు ఆకర్షణీయ ఉద్యోగంతో పాటు కీర్తిని తెచ్చిపెడతాయని అన్నారు. ఈ సందర్భంగా క్యాంప్ కమాండెంట్ కల్నల్ జయంత, పరిపాలనాధికారి కల్నల్ కృష్ణలు కెప్టెన్: డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డిని జ్ఞాపికతో సన్మానించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో శిక్షణా సిబ్బంది, ఎన్‌సిసి అధికారులు, 550 మంది ఎన్‌సిసి కొడెట్లు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

**జనసైన్యం సిటి**

ఈ రబీ సీజన్ లో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా,రికార్డు స్థాయిలో ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోళ్లను పూర్తి చేసిందని ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందనడానికి ఈ కొనుగోళ్లే నిదర్శనమన్నారు.ఈ రబీ సీజన్ లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 334 కొనుగోలు కేంద్రాల ద్వారా రికార్డు స్థాయిలో 429921.

మెట్రిక్ టన్ల వరి ధాన్యాన్ని విజయవంతంగా సేకరించామని,ఇందుకు గాను రైతులకు దాదాపు 1,018 కోట్ల 62 లక్షల రూపాయలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి ఎలాంటి ఆలస్యం లేకుండా చెల్లించామని స్పష్టం చేశారు.గత ఏడాదితో పోలిస్తే ఈసారి పెద్దపల్లి జిల్లాలో సుమారు 29వేల మెట్రిక్ టన్ల ధాన్యం అదనంగా సేకరించినట్లు వివరించిన ఆయన,పెద్దపల్లి నియోజకవర్గం లో మొక్కజొన్నలు 5800 రైతుల దగ్గర నుండి 26443 మెట్రిక్ టన్లమొక్కజొన్నను

మార్కెట్ యార్డుల ద్వారా సుమారు కూడా కొనుగోలు చేశామని తెలిపారు.అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసినా,రంగు మారినా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుని, రైతుల వద్ద చివరి గింజ వరకు కొనుగోలు చేసిందని స్పష్టం చేశారు.భవిష్యత్తులో రైతులు పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ ఉంచేందుకు పెద్దపల్లి నియోజకవర్గంలో 1.70 లక్షల మెట్రిక్ టన్ల సామర్థ్యం గల గోదాముల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపారు.ఇందులో భాగంగా ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో గిడ్డంగుల సంస్థ ద్వారా 20వేల మెట్రిక్ టన్ల సామర్థ్యంతో గోదాము పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని,సింగిల్ విండో ఆధ్వర్యంలో మరో 14వేల మెట్రిక్ టన్ల గోదాముకు భూమి కేటాయించామని చెప్పారు. రాబోయే రోజుల్లో ఓదెల మండలంలో 20వేల మెట్రిక్ టన్ను, శ్రీరాంపూర్‌లో 2వేల మెట్రిక్ టన్ను,పెద్దపల్లి మండలంలో 2వేల మెట్రిక్ టన్ల సామర్థ్యం గల గోదాముల నిర్మాణానికి టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ఎటువంటి ప్రకృతి విపత్తులు వచ్చినా రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యాన్ని భద్రపరుచుకోవడానికి ఈ గోదాములు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఇదే సమయంలో విపక్షాల తీరుపై ప్రభుత్వ విప్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.బీఆర్ఎస్,బీజేపీలు ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తూ రైతులను రెచ్చగొడుతున్నాయని మండిపడ్డారు. పెద్దపల్లి నియోజకవర్గానికి కాళేశ్వరం ప్రాజెక్టు నీటి వల్ల పంటలు పండలేదని,గతంలో జవహర్ లాల్ నెహ్రూ,ఇందిరా గాంధీ ల కాలంలో ప్రారంభమైన ఎస్ఆర్ఎస్పీ కెనాల్ నీటి ద్వారానే ఇక్కడి రైతులకు సాగునీరు అందిందని స్పష్టం చేస్తూ,కాళేశ్వరం ద్వారా ఏ ఊరికి నీళ్లొచ్చాయో సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం మేడిగడ్డ,అన్నారం బ్యారేజీల నిర్మాణంలో తీవ్ర లోపాలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని, అందుకే బ్యారేజీలు కుంగిపోయాయని ఆరోపించారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికల ఆధారంగా శాస్త్రీయంగా మేడిగడ్డ బ్యారేజ్ రిపేర్ పనులను చేపడుతోందని వివరించారు.ప్రాజెక్టులపై అవగాహనతో మాట్లాడాలని,సలహాలు ఇచ్చేందుకు మాజీ సీఎం కేసీఆర్ ని అసెంబ్లీకి రావాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఆహ్వానించినా ప్రతిపక్షాలు ముందుకు రావడం లేదని విమర్శించారు.జిల్లాలో ధాన్యం,మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను ఇంత పకడ్బందీగా విజయవంతం చేసినందుకు జిల్లా కలెక్టర్ కు,ఐకేపీ మహిళా సంఘాల ప్రతినిధులకు మరియు వివిధ శాఖల అధికారులకు ప్రభుత్వ విప్ విజయరమణారావు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూర మల్లారెడ్డి,మాజీ జెడ్పిటిసి సారయ్య గౌడ్,సమా రాజేశ్వర్ రెడ్డి, రాండి తిరుపతి రెడ్డి, కొమ్మ పోచాలు, శ్రీగరి శ్రీనివాస్, అరె సంతోష్,మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ కౌన్సిలర్లు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల ఖాళీలు భర్తీ చేయటంలో రేవంత్ సర్కార్ విఫలం



భావండ్లపల్లి యుగంధర్ ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి

**జనసైన్యం సిటి**

తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుండగా, ప్రభుత్వం మాత్రం హామీలు, ప్రకటనలతో కాలయాపన చేస్తోందని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయకుండా ప్రభుత్వ విద్యాసంస్థల మూసివేత సరికాదని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సహాయ కార్యదర్శి భావండ్లపల్లి యుగంధర్ తీవ్రంగా విమర్శించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గీతా భవన్ చౌరస్తా లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భావండ్లపల్లి యుగంధర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మరియు అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ఇప్పటికీ రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఉన్న భారీ ఖాళీలను పూర్తిస్థాయిలో భర్తీ చేయడంలో విఫలమైందన్నారు . యువతకు ఉద్యోగాలపై ఆశలు చూపించి, ఇప్పుడు నియామకాల విషయంలో స్పష్టమైన కార్యాచరణ లేకపోవడం ఆందోళన కలిగించే విషయమని వారు విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అనేక శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు . పోలీస్ శాఖలో సుమారు 12,000 పోస్టులు, వైద్య ఆరోగ్య శాఖలో 10,000కు పైగా పోస్టులు, గ్రామ పాలన మరియు రెవెన్యూ శాఖలో 10,954 గ్రామ పాలన అధికారి పోస్టులు, మహిళా శిశు సంక్షేమ శాఖలో 14,236 అంగన్‌వాడీ టీచర్ మరియు హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే ఇంజనీరింగ్ శాఖల్లో (=ఉడీ, ఇరిగేషన్, పంచాయతీరాజ్) 2,500--3,000 పోస్టులు, ూ=ుజలో 3,038 పోస్టులు, దేవాదాయ శాఖలో 190 జుూ పోస్టులు, వ్యవసాయ శాఖలో సుమారు 148 పోస్టులు, అటవీ శాఖలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ తదితర పోస్టులు, సచివాలయం, ఆర్థిక, న్యాయ మరియు ఇతర శాఖల్లో 7,000--8,000 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు వివిధ నివేదికలు సూచిస్తున్నాయన్నారు. ఇటీవల టీజీపీఎస్సీ(తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్) ద్వారా కొన్ని నియామక నోటిఫికేషన్లు విడుదల కావడం స్వాగతించదగిన విషయమే అయినప్పటికీ, అవి రాష్ట్రంలోని మొత్తం ఖాళీలతో పోలిస్తే చాలా స్వల్పమని వారు దుయ్యాబట్టారు . అటవీ శాఖలో 1,393 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులు, రోడ్లు–భవనాల శాఖ మరియు కాలుష్య నియంత్రణ మండలిలో 290 ఇంజనీరింగ్ పోస్టులు, విద్యాశాఖలో 24 డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్లు వెలువడ్డాయని, ప్రభుత్వం శాఖల వారీగా మొత్తం మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్య, ఖాళీ పోస్టుల వివరాలను ప్రజలకు వెల్లడించకుండా వాస్తవాలను దాచిపెడుతోందనే అనుమానం కలుగుతోందన్నారు. అందుకే రాష్ట్రంలోని అన్ని శాఖలపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తోందన్నారు . ప్రభుత్వ విద్యారంగం కూడా తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి, నిధుల కొరత కారణంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలహీనపడుతుండగా, ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరిట విద్యార్థులు, తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సరికావని, 27వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను 4,000 సమీకృత పాఠశాలలుగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాల విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకోవైపు 8వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్య హక్కు అయినప్పటికీ, విద్యార్థులు అప్పులు చేసి చదువుకునే పరిస్థితిని ప్రభుత్వాలు సృష్టిస్తున్నాయన్నారు. ఉద్యోగాల భర్తీకి బదులుగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలను ప్రోత్సహించడం యువత భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని . ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయకుండా కాంట్రాక్టు విధానాలతో నెట్టుకొస్తే ప్రజా సేవల నాణ్యత దెబ్బతింటుందని వారు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యువత, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపట్టడం తప్ప మరో మార్గం ఉండదని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలోనగర కార్యదర్శి చెంచాల మురళి అరవింద్ ఉదయ భాస్కర్ హేమంత్ శ్రీనివాస్ నాయక్ రాజకుమార్ రమేష్ చేరను వినోదు రాజకుమార్ భాస్కర్ రెడ్డి ఉపేందర్ అవినాష్ యువత,నిరుద్యోగులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన ఈ రాష్ట్రానికి రక్షణ కవచంగా ఉంటుంది



**జనసైన్యం సిటి**

తెలంగాణ రక్షణ సేన జెండా పండుగలో భాగంగా ఈరోజు మానకొండూరు నియోజకవర్గం లోని శంకరా పట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో మండల నాయకులు చిట్టెంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా పండుగ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్, మానకొండూరు నియోజకవర్గం ఇన్చార్జ్ బుడిగె పర్శారం గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి కరీంనగర్ జిల్లా బాధ్యులు మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన ఈ రాష్ట్రానికి రక్షణ కవచంగా ఉండడానికి ఆవిర్భవించిన రాజకీయ పార్టీ అని తెలంగాణ ప్రయోజనాలను ఎవరు దెబ్బతీసిన వారిని ప్రజాక్షేత్రంలో ఎండగట్టడమే తెలంగాణ రక్షణ సేన కర్తవ్యం అని ఈ రాష్ట్ర ప్రయోజనాలను ఢిల్లీకి తాకట్టు పెడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్ద దింపడమే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేయాలని వారు పిలుపునిచ్చారు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవితమ్మ గత రెండున్నర సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాల కోసం నిరంతర పోరాటం చేస్తుందని రాజకీయంగా వెనకబడి ఉన్న వర్గాలను చైతన్యం చేసి ఈ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే పనిగా కవితమ్మ ముందుకు పోతున్నారని కవితమ్మ నాయకత్వంలో ఏర్పడినటువంటి తెలంగాణ రక్షణ సేన బడుగు బలహీన వర్గాల ప్రయోజనాలకు ఇబ్బంది కలిగితే పోరాటం చేస్తుందని వారు అన్నారు.తెలంగాణ గడ్డమీదికి వచ్చి తెలంగాణ ఉద్యమకారులను ఇక్కడి ప్రజలను కించపరిచే విధంగా మాట్లాడిన పవన్ కళ్యాణ్ కు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది పవన్ కళ్యాణ్ బ్యాక్ కిల వెనక ఇక్కడి రాజకీయ నాయకుల హస్తం ఉంది కనుకనే అంత ధైర్యంగా మాట్లాడిన సందర్భం చూసినం తెలంగాణ ప్రాంత అస్తిత్వాన్ని ఇక్కడి ఉద్యమకారులను ఎవరు కించపరిచే విధంగా మాట్లాడిన తెలంగాణ ప్రజలు సహించరని ఈ సందర్భంగా వారు అన్నారు కరీంనగర్ జిల్లాలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో జెండా పండుగ కార్యక్రమం ఒక పండగ వాతావరణం లో కొనసాగుతుందని రానున్న రోజుల్లో మండల స్థాయిలో గ్రామస్థాయిలో జెండా పండుగ కార్యక్రమాలు నిర్వహించుకుని కరీంనగర్ జిల్లాలో తెలంగాణ రక్షణ సేనను అత్యంత బలోపేతమైనటువంటి రాజకీయ పార్టీగా తీర్చిదిద్దుతాం అని కరీంనగర్ జిల్లా తెలంగాణ రక్షణ సేన బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకురాలు యండి సల్మ, అత్తార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు శ్రీరాముల రమేష్, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, మానకొండూర్ నియోజకవర్గ అబ్జర్వర్ మల్లారెడ్డి, శాతవాహన యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు చెన్నమల్ల చైతన్య, రాష్ట్ర నాయకులు వెలిగేటి రవికుమార్, జిల్లా నాయకులు బాసవేని రాజేందర్ గర్శకుర్తి విద్యాసాగర్ యండి ఉమర్, కొండపాక రాకేష్, మనుపాటి, రమేష్ సుజీత్, మహిళ విభాగం జిల్లా సీనియర్ నాయకురాలు జంగ అపర్ణ, అంజలి, డిటి శిరీష రమేష్, కవిత తదితరులు పాల్గొన్నారు.



# మనిషికో స్నేహం, మనసుకో దాహం, అంటూ అమలిన భారతి రాజా ఇక లేరు

డా.జి. భాస్కర్ యాదవ్

దాదాపు నాలుగు దశాబ్దాల పాటు చలన చిత్ర రంగంలో తనదైన ముద్ర వేసిన భారతి రాజా దర్శకుడిగా, నటుడిగా విశేష ఖ్యాతి గడించాడు. ఆయనకు భార్య చంద్ర లీల, కుమార్తె జనని ఉన్నారు. కుమారుడు గత ఏడాది మార్చి నెలలో మరణించారు. ఆయన పార్థివ దేహాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి సందర్శించి నివాళులు అర్పించారు. మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ పళని స్వామి సినీ ప్రముఖులు రజనీకాంత్ ,కమలహాసన్, సూర్య, పార్తిబన్, సిద్ధార్థ, సత్యరాజ్, రాధా, సుహాసిని, ఇళయరాజా, శంకర్ తదితరులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. తమిళనాడు ఇన్చార్జి గవర్నర్ మరియు చిరంజీవి, మోహన్ లాల్, రాజమౌళి. సినీ, రాజకీయ రంగ ప్రముఖులు సంతా పాలు ప్రకటించారు. ఆయన అంత్యక్రియలను గురువారం సాయంత్రం స్వగ్రామం లో ప్రభుత్వ లాంఛనలతో నిర్వహించనున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ప్రకటించారు. భారతి రాజా దర్శకత్వం వహించిన పలు చిత్రాలు నాటి సామాజిక రుగ్మతలు, కుల వివక్షతకు, మూఢనమ్మకాలను కళ్ళకు కట్టాయి, ఆయన ఎంచుకునే కథ అంశాలు క్లిష్టమైనప్పటికీ ప్రతి సామాన్యుడికి అర్థమయ్యేలా వాటిని తెరపై ఆవిష్కరించారు. గ్రామీణ నేపథ్య చిత్రాలే కాదు. ఆడ శిశు హత్యలకు వ్యతిరేకంగా మహిళా ప్రాధాన్యత చిత్ర లను కూడా రూపొందించాడు.

ఒక సీతాకోక చిలుక ఎగిరిపోయింది.తూర్పుకు వెళ్ళవలసిన రైలొకటి పడమరకు వెళ్ళిపోయింది. పదహారేళ్ళ వయసుకు శతమానం భవతి పచ్చికొట్టింది.ముదల్ మరియాదై చివరి స్థానాన్ని దాటి దిగంతం లో కలిసిపోయింది. అవును. భారతీరాజా ఇకలేరు.తమిళ తెరను కప్పేసిన మెలోడి డ్రామాకి,అవుట్ స్పోకెన్ సంభాషణలకి చెల్లు చీటీ ఇచ్చి, తమిళ చిత్రాన్ని నాలుగు గోడల మధ్య నుండి విశాల ప్రపంచం లోకి తీసుకుని వచ్చి,ప్రేక్షకుడికి తన కళ్ళముందే ఉన్న తన ప్రకృతిక సౌందర్యాన్ని తనకే సరి కొత్తగా పరిచయం చేసిన భారతీ రాజా ఇకలేరు. సామాన్య మనుషుల అసామాన్య భావోద్వేగాలకు పెద్ద పీట వేసిన భారతీ రాజా ఇకలేరు. ఆయన 1941 జులై 17 న జన్మించారు. భారతి రాజా తల్లిదండ్రులు ఆయనకు పెట్టిన పేరు చిన్న స్వామి పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడే సాహిత్యం, నాటకలపై ఆసక్తి చూపించేవారు. సినిమాల్లో ఆసక్తితో చెన్నైకి వచ్చి జీవనోపాధి కోసం పెట్రోల్ బంకుల్లో పనిచేశాడు. అలా పని చేయడం వల్లే ఆయన సినీ ప్రపంచానికి ఆత్మబంధువు అయ్యాడు. అందుకొరకే ఆయన తెరకెక్కించిన ప్రతి చిత్రంలో సన్నివేశాలు అన్నీ కూడా పల్లెటూరి నేపథ్యాన్ని, ప్రకృతిని ఒడిసి పట్టుకునేటట్టు ఉంటాయి. పల్లె లు పంచే మమకారం, పొలం గట్లపై విహారం ఆయన సినిమా అంటే మట్టి గుబాలింపు సహజమైన సౌందర్యం సంఘర్షణలకు చిరునామా, పాటలు చెక్కు చెదరకుండ అతి సహజంగా ఉంటాయి. ఆయన సినిమాలు పల్లెలో కట్టుకున్న అందమైన పొదరిల్లులు అందుకే ఆ సినిమాలు కాలంతో పోటీపడుతూ నిత్య నూతనంగా నిలిచిపోయాయి.

భారతీ రాజా రాకతో తమిళ సినిమా శైలి మాత్రమే కాదు, మొత్తం దక్షిణ భారత సినిమా ఆలోచనా విధానమే మారిపోయింది. పల్లెటూరి మట్టి వాసనను, గ్రామీణ సంస్కృతిని, పల్లెటూరి మనుషుల అంతరంగలను వెండితెరపై భారతీరాజా చూపించినంత అద్భుతంగా ఎవరూ చూపించలేరనే పేరును ఆయన సొంతం చేసుకున్నారు.భారతీరాజా దర్శకత్వ శైలి అత్యంత విలక్షణమైనది. సినిమా అంటే కేవలం నటీనటులు చెప్పే డైలాగులు మాత్రమే కాదని, కెమెరా కదలికలు, నేపథ్య సంగీతం, ప్రకృతి కూడా మాట్లాడగలవని ఆయన నిరూపించారు. భారతీరాజా సినిమాల్లో విజువల్స్ చాలా బలంగా ఉంటాయి. ఎర్రటి మట్టి రోడ్లు, చెరువులు, పొలాలు, ఎండ తీవ్రత, వర్షం, ఇవన్నీ ఆయన సినిమాల్లో కేవలం నేపథ్యాలుగా కాక కథలో పాత్రలుగా మారిపోతాయి. పాత్రల భావోద్వేగాలను ప్రతిబింబించడానికి ప్రకృతిని ఒక సాధనంగా వాడుకోవడం ఆయన శైలి.

సాంప్రదాయక సినిమా సూత్రాలను బద్దలు కొడుతూ, పాత్రల సహజత్వానికి ఆయన అగ్రతాంబూలం ఇచ్చారు. మెలోడ్రామాను తగ్గించి, మనుషుల మధ్య ఉండే అసలైన మానసిక సంఘర్షణను తెరపై చూపించారు. నిశ్శబ్దం ఒక భాష అనీ, అదొక బలమైన భావ వ్యక్తీకరణ అని ఆయన తన సినిమాల ద్వారా నిరూపించారు.

సంగీత దర్శకుడు ఇళయరాజాతో ఆయనకు ఉన్న అనుబంధం సినిమా చరిత్రలోనే ఒక స్వర్ణయుగం. భారతీరాజా దృశ్య శైలికి, ఇళయరాజా జానపద శాస్త్రీయ సంగీత మిశ్రమానికి కుదిరిన బంధం తమిళ సినిమాకు ప్రాణం పోసింది. పాటలను కేవలం వినోదం కోసమే కాకుండా, కథను ముందుకు నడిపించేందుకు, పాత్రల అంతరంగాన్ని ఆవిష్కరించేందుకు ఆయన వాడుకున్నారు. కొత్త నటీనటులను పరిచయం చేయడంలో ,వాళ్ళనుండి నుండి అద్భుతమైన నటనను రాబట్టడంలో ఆయన సిద్ధహస్తుడు. రాధిక, రాధ, కార్తీక్, సుధాకర్ వంటి ఎందరో నటీనటులు ఆయన పాఠశాల నుండి వచ్చినవారే.

భారతీరాజా అందించిన అద్భుతమైన సినిమాల జాబితా చాలా పెద్దది. ఆయన కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన మొదటి సినిమా '16 వయతినిలే' (తెలుగులో 'పదహారేళ్ళ వయసు'). శ్రీదేవి, కమల్ హాసన్, రజనీకాంత్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా అప్పట్లో ఒక సంచలనం. ఒక పల్లెటూరి అమ్మాయి అమాయకత్వాన్ని, చుట్టూ ఉండే మనుషుల స్వార్థాన్ని, క్రూరత్వాన్ని ఎంతో యథార్థంగా చూపించిన చిత్రమిది. ఈ సినిమాతోనే ఆయన గ్రామీణ చిత్రాల ట్రెండ్‌కు శ్రీకారం చుట్టారు.

ఆ తర్వాత వచ్చిన 'కిళక్కే పోగుం రైల్' (తెలుగులో 'తూర్పు వెళ్ళే రైలు') కూడా గ్రామీణ నేపథ్యంలో సాగే ఒక అందమైన ప్రేమకథగా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. ఒక రైలు చుట్టూ, ఆ ఊరి మనుషుల నమ్మకాల చుట్టూ అల్లిన ఈ కథ ఒక దృశ్య కావ్యం. 'సిగప్పు రోజాక్కల్' (తెలుగులో 'ఎర్ర గులాబీలు') సినిమాతో ఆయన తన శైలిని పూర్తిగా మార్చి, ఒక అద్భుతమైన సైకో థ్రిల్లర్‌ను అందించారు. కమల్ హాసన్ కి మాత్రమే సాధ్యమైన నటనతో, మానసిక విశ్లేషణతో సాగే ఆ సినిమా భారతీరాజాలోని వైవిధ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది.

ఆయన దర్శకత్వంలో వచ్చిన మరొక అద్భుత చిత్రం 'అలైగల్ ఓయివత్తిల్లై' (తెలుగులో 'సీతాకోకచిలుక'). మతాంతర ప్రేమ, సమాజంలోని కట్టుబాట్లు, యువతరం ఆలోచనలను ప్రతిబింబిస్తూ వచ్చిన ఈ సినిమా ఒక సంగీత సంచలనం కూడా.

'ముదల్ మరియాదై' సినిమా భారతీరాజా కెరీర్‌లో ఒక శిఖరాగ్రం లాంటిది. శివాజీ గణేషన్, రాధ నటించిన ఈ చిత్రం ఒక మధ్యవయస్కుడైన వ్యక్తికి, ఒక పేద యువతికి మధ్య ఉండే పవిత్రమైన, సమాజానికి అందని అనుబంధాన్ని ఎంతో హుందాగా , సున్నితంగా ఆవిష్కరించింది. తెలుగు లో భారతీరాజా నేరుగా "కొత్త జీవితాలు", "ఆరాధన", "జమదగ్ని" లాంటి సినిమాలు చేసారు




భారతీరాజా దర్శకత్వ శైలిని జాగ్రత్తగా పరిశీలిస్తే బ్రిటిష్ క్లాసిక్ సినిమాల దిగ్గజం డేవిడ్ లీన్ గుర్తుకువస్తారు. ఈ ఇద్దరు దర్శకులు వేర్వేరు కాలాలకు, వేర్వేరు సంస్కృతులకు చెందినవారైనప్పటికీ, వారి దృశ్య చిత్రణ శైలిలో (Visual Storytelling) అత్యంత ఆశ్చర్యకరమైన సామ్యాలు కనిపిస్తాయి. సినిమాను కేవలం నటీనటుల సంభాషణల ద్వారా కాకుండా, కంటికి కనిపించే ల్యాండ్‌స్కేప్స్, కెమెరా కదలికలు, ఎడిటింగ్ టెక్నిక్స్ ద్వారా ఒక దృశ్య కావ్యంగా మలచడం వీళ్ళిద్దరిలో కనిపించే ఒక సాధారణ పోలిక. అయితే అతి పెద్ద సారూప్యం ప్రాకృతిక నేపథ్యాన్ని కేవలం ఒక లొకేషన్‌లా కాకుండా కథలో ఒక సజీవ పాత్రగా మార్చడం.

డేవిడ్ లీన్ అనగానే మనకు 'లారెన్స్ ఆఫ్ అరేబియా' సినిమాలో అనంతంగా విస్తరించి ఉండే ఎడారి గుర్తుకొస్తుంది. ఆ సినిమాలో ఎడారి అనేది కేవలం బ్యాక్‌డ్రాప్ కాదు, అది ప్రధాన పాత్ర అయిన లారెన్స్ మానసిక ఒంటరితనానికి, అహంకారానికి, అతను ఎదుర్కొనే సవాళ్లకు ఒక ప్రతీక. సరిగ్గా ఇదే శైలి భారతీరాజా సినిమాల్లోనూ కనిపిస్తుంది. 'ముదల్ మరియాదై' (వీబన్ష్ట్రుశ్రీ మీుతీఅఖుుఎష్ట్రుబ) లో పల్లెటూరి చెరువు, పచ్చని పొలాలు, ప్రశాంతంగా సాగే నది కేవలం అందం కోసం చూపించినవి కావు. అవి ఆ సినిమాలో శివాజీ గణేషన్, రాధల మధ్య కుదురుకున్న నిశ్శబ్ద అనుబంధానికి, వారి అంతరంగంలోని ప్రశాంతతకు అద్దం పడతాయి. అలాగే, లీన్ తన 'డాక్టర్ జివాగో' ) సినిమాలో రష్యాలోని శీతాకాలపు మంచును, చలిని పాత్రల మధ్య ఉండే దూరాన్ని, నిస్సహాయతను చూపించడానికి వాడుకుంటే, భారతీరాజా 'అలైగల్ ఓయివత్తిల్లై' (తెలుగులో సీతాకోక చిలుక ) సినిమాలో ఎగసిపడే సముద్రపు అలలను, తీరాన్ని ఇద్దరు ప్రేమికుల మధ్య ఉండే మతాంతర సంఘర్షణకు, వారి గుండెల్లోని ఆవేదనకు ప్రతీకగా నిలిపారు.

డేవిడ్ లీన్ వైడ్ షాట్స్ (Wide Shots) ఉపయోగించడంలో సిద్ధహస్తుడు. 'లారెన్స్ ఆఫ్ అరేబియా'లో సుదూరం నుండి ఒక ఒంటరి మనిషి గుర్రంపై వస్తున్న షాట్ సినిమా చరిత్రలోనే అత్యంత ప్రసిద్ధమైనది. మనిషి ప్రకృతి ముందు ఎంత చిన్నవాడో చూపిస్తూనే, అతని సంకల్పాన్ని ఎలివేట్ చేయడానికి ఆ వైడ్ ఫ్రేమ్ ను ఒక సాధనంగా వాడుకున్నాడు డేవిడ్ లీన్ . భారతీరాజా కూడా సరిగ్గా ఇదే టెక్నిక్‌ను తన గ్రామీణ చిత్రాలలో అద్భుతంగా అమలు చేశారు. 'తూర్పు వెళ్ళే రైలు' (ఖఱఒష్ట్రుఎవూశీస్త్రబం ఝుఅశ్రీ) సినిమాలో పచ్చని పొలాల మధ్య నుండి సుదూరంగా పరుగెడుతూ వచ్చే రైలును వైడ్ యాంగిల్‌లో చూపిస్తారు. ఆ ఊరి మనుషుల నమ్మకాలు, ఆచారాల మధ్య నలిగిపోయే ఇద్దరు ప్రేమికుల జీవిత ప్రయాణానికి ఆ పరుగెత్తే రైలు షాట్ ఒక అద్భుతమైన విజువల్ మెటఫర్ అనిపిస్తుంది ఎడిటింగ్, విజువల్ ట్రాన్సిషన్స్ విషయంలో కూడా వీరిద్దరి ఆలోచనా విధానం ఒకేలా సాగుతుంది. డేవిడ్ లీన్ తన సినిమాల్లో 'మ్యాచ్ కట్' లని అద్భుతంగా వాడుకునేవారు.'లారెన్స్ ఆఫ్ అరేబియా" లో లారెన్స్ ఒక అగ్గిపుల్లను ఊది ఆర్పే షాట్ నుండి నేరుగా ఎడారిలో సూర్యుడు ఉదయించే షాట్‌కు కట్ అవుతుంది. అది కేవలం సీన్ మారడం కాదు, కథలోని తీవ్రతను మార్చే ఒక దృశ్య ప్రయోగం. భారతీరాజా కూడా తన సినిమాల్లో ఇటువంటి కట్స్ ఎన్నో చేశారు. 'పదహారేళ్ళ వయసు' సినిమాలో శ్రీదేవి అమాయకత్వాన్ని చూపించే సీన్ నుండి, రజనీకాంత్ క్రూరత్వాన్ని ఊరి పెద్దల స్వార్థాన్ని చూపించే సీన్లకు మారేటప్పుడు ప్రకృతిలోని మార్పులను అంటే హఠాత్తుగా ఎండ తీవ్రత పెరగడం, కాకి అరవడం వంటి దృశ్యాలను మ్యాచ్ కట్స్‌గా వాడుకుని ప్రేక్షకుల మైండ్‌సెట్‌ను కథకు అనుగుణంగా మార్చేవారు.

మానవ సంబంధాలలోని సంక్లిష్టతలను భారీ కాన్వాస్‌పై చూపిస్తూనే, పాత్రల సున్నితత్వాన్ని కోల్పోకుండా జాగ్రత్తపడడం ఇద్దరిలోనూ కనిపిస్తుంది. డేవిడ్ లీన్ 'ఎ ప్యాసేజ్ టు ఇండియా' సినిమాల్లో సమాజం అంగీకరించని బంధాలు, సంస్కృతుల మధ్య ఘర్షణలు ఉంటాయి. భారతీరాజా కూడా తన కెరీర్ పొడవునా కుల వివక్ష, మతాంతర కట్టుబాట్లు, సమాజం గీసిన గీతలను ఎదిరించే ప్రేమకథలనే ఎంచుకున్నారు. కానీ ఆ ఘర్షణను కేవలం గొడవలుగా కాకుండా, పాత్రల అంతరంగంలో జరిగే యుద్ధంగా, అత్యంత సున్నితమైన భావోద్వేగాలతో దృశ్యబద్ధం చేశారు. అందుకే, వెస్ట్ లో డేవిడ్ లీన్ కెమెరాతో ఎలాంటి దృశ్య కావ్యాలు సృష్టించారో, ఈస్ట్ లో భారతీరాజా కూడా పల్లెటూరి నేపథ్యంలో అలాంటి క్లాసిక్స్‌ను కెమెరా కంటితోనే లిఖించారు.

భారతీరాజా కేవలం కెమెరాను స్టూడియో నాలుగు గోడల నుండి బయటకు తీసుకురావడమే కాదు, సినిమాటోగ్రఫీ ఎడిటింగ్ రంగాలలో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పారు. అంతకుముందు వరకు సినిమా అంటే ఫిలిం నెగెటివ్‌పై రంగుల అలంకరణ అనే భావన ఉండేది. కానీ, ఆయన సహజమైన సూర్యకాంతిని (Natural Lighting), సంధ్యా సమయపు వెలుతురును, పల్లెటూరి రాత్రుల చీకటిని యథాతథంగా తెరపై బంధించి, విజువల్స్‌కు ఒక సరికొత్త అర్థాన్ని ఇచ్చారు. నిశ్శబ్దానికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యత కేవలం పాత్రల మధ్యే కాదు, సౌండ్ డిజైనింగ్‌లోనూ కనిపిస్తుంది. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఆయన సినిమాల్లో కోయిల కూతలు, గాలికి ఊగే ఆకుల చప్పుడు, ఎద్దుల బండ్ల గజ్జెల రవళి, నది ప్రవాహ ధ్వని వంటి పరిసరాల శబ్దాలను (Ambient Sounds) కథలో లీనమయ్యేలా వాడుకుని ప్రేక్షకుడిని నేరుగా ఆ గ్రామంలో కూర్చోబెట్టిన అనుభూతిని కలిగించేవారు.

భారతీరాజా సినిమాల్లో మహిళా పాత్రల చిత్రణ అత్యంత శక్తిమంతంగా, సమాజ ఆలోచనలను ప్రశ్నించే విధంగా ఉంటుంది. ఆయన సృష్టించిన నాయికలు కేవలం గ్లామర్ బొమ్మలు కాదు; వారిలో పల్లెటూరి అమాయకత్వం కనిపిస్తూనే, కష్టాలను ఎదుర్కొనే మానసిక ధైర్యం, పురుషాధిక్య సమాజాన్ని ఎదిరించే తిరుగుబాటు స్వభావం మూర్తీభవిస్తాయి. ప్రేమ కోసం ప్రాణాలనైనా ఇచ్చే లేదా కులమతాల కట్టుబాట్లను తెంచుకుని పోరాడే ఒక అద్భుతమైన వ్యక్తిత్వం ఆయన సృష్టించే ప్రతి నాయిక పాత్రలోనూ అంతర్లీనంగా ప్రవహిస్తుంది.

దర్శకుడిగా అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చుకున్న భారతీరాజా, నటుడిగా కూడా తన ప్రత్యేకతను నిలుపుకున్నారు సాధారణంగా దర్శకులు నటిస్తే వారిలో దర్శకుడు కనిపిస్తుంటాడు, కానీ భారతీరాజా నటుడిగా మారినప్పుడు పూర్తిగా ఆ పాత్రలోనే లీనమైపోతారు. ఆయన బేస్ వాయిస్ , కళ్ళల్లో ఉండే తీవ్రత నటుడిగా ఆయనకు ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. మొదట్లో తన సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో మెరిసిన ఆయన, ఆ తర్వాత పూర్తిస్థాయి నటుడిగా మారి పవర్‌ఫుల్ పాత్రలను పోషించారు. మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన 'ఆయుధ ఎళుతు' (తెలుగులో 'యువ') సినిమాలో ఆయన పోషించిన రాజకీయ నాయకుడి పాత్ర ఆయన నటనకు ఒక మచ్చుతునక. కుటిల రాజకీయం చేసే ఒక వృద్ధ రాజకీయవేత్తగా, యువతరం ఆలోచనలను అణచివేయాలని చూసే క్రూరమైన విలన్‌గా ఆయన చూపించిన హావభావాలు, నటన అద్భుతం.ఇటీవల వచ్చిన 'తిరుచిత్రంబలమ్' (తెలుగులో 'తిరు') సినిమాలో ధనుష్‌కు తాతగా ఆయన చేసిన నటన ప్రేక్షకులను కంట నీరు పెట్టిస్తుంది. నటుడిగా కెమెరా ముందు ఎలా ప్రవర్తించాలో, పాత్రకు ఎంతవరకు అవసరమో అంత మాత్రమే ఎలా నటించాలో ఆయనకు బాగా తెలుసు. ఆరు జాతీయ చలనచిత్ర పురస్కారాలు, పద్మశ్రీ అవార్డు వంటి ఎన్నో గౌరవాలు ఆయన ప్రతిభకు దక్కిన గుర్తింపు అనుకుంటాము కానీ అసలైన గుర్తింపు ప్రేక్షకుల గుండెల్లో ఆయన సినిమాలకు ఉన్న స్థానం. ఒక పక్క సమాజంలోని కుల వివక్ష, కట్టుబాట్లు, మూఢనమ్మకాలపై తన సినిమాల ద్వారా తిరుగుబాటు చేస్తూనే, మరోపక్క మానవత్వంలోని మంచితనాన్ని, ప్రేమను సున్నితంగా ఆవిష్కరించిన భారతీరాజా ప్రయాణం భారతీయ సినిమా చరిత్రలో ఎప్పటికీ ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది. ఆయన దర్శకత్వ శైలి, నటన రాబోయే తరాలకు ఒక పాఠ్యపుస్తకం లాంటివి తమిళ, తెలుగు చలనచిత్ర పరిశ్రమలలోని నేటి తరం అగ్ర దర్శకులు ఎందరో ఇప్పటికీ తాము భారతీరాజా సినిమా స్కూల్ నుండి స్పూర్తి పొంది ఇక్కడికి వచ్చామని గర్వంగా చెప్పుకుంటారు. ఆయన ప్రయోగశాల నుండి వచ్చిన సాంకేతిక నిపుణులు, నటీనటులు భారతీయ సినిమాను దశాబ్దాల పాటు ఏలారు. చలనచిత్ర రంగానికి ఆయన చేసిన ఈ సమగ్ర సేవలు, సృష్టించిన విప్లవాత్మక మార్పులు ఒక తరాన్ని ప్రభావితం చేయడమే కాకుండా, సినిమా ఉన్నంత కాలం భారతీరాజా అనే పేరును సజీవంగా ఉంచుతాయిభారతీరాజా గారూ మిస్ యు మీరు ఎక్కడ ఉన్నా మీ ఆత్మకు శాంతి కలగాలని అశేష ప్రేక్షక లోకం ఆశిస్తుంది.




# ఒకేసారి 2 వేల స్కూళ్లలో "టిఫిన్ బైఠక్"లు

కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యాన్ని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 13న "స్వచ్ఛ పాఠశాల" పేరుతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత ప్రభుత్వ పాఠశాలలను శుభ్రం చేయాలంటూ వినూత్న రీతిలో కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే . బండి సంజయ్ పిలుపు మేరకు రేపు ఉదయం 9 గంటలకు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని స్కూళ్లలో "టిఫిన్ బైఠక్" పేరుతో ఆయా గ్రామాల ప్రజలు, వివిధ పార్టీల కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు రాజకీయాలకు అతీతంగా సమావేశం కానున్నారు. ఎవరి సద్ది వాళ్లే తెచ్చుకుని అందరూ స్కూల్ ఆవరణలో ఒకే చోట చేరి "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమాన్ని ఏ విధంగా నిర్వహించాలి? ఎవరు ఏ తరగతి గదిని శుభ్రం చేయాలి? అనే అంశంపై చర్చించనున్నారు.

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలన్నీ కలిపి దాదాపు 2 వేల పాఠశాలలున్నాయి. రేపు ఉదయం ఒకేసారి 2 వేల పాఠశాలల్లో 'టిఫిన్ బైఠక్" పేరుతో సమావేశం కాబోతున్నారు. ఒక్కో స్కూలుకు సగటున 25 మంది హాజరవుతున్నారు. వీరంతా ఆ ఊరులో ఉన్న స్కూల్ లో ఎన్ని తరగతులున్నాయి? వాటిని క్లీన్ చేయడానికి ఒక్కో క్లాస్ రూంకు ఎంత మంది అవసరం అవుతుందని అంచనా వేస్తారు. ఒక్కో క్లాస్ రూంకు ఇద్దరు లేదా ముగ్గురు చొప్పున బాధ్యత తీసుకుంటారు. ఈనెల 13న సొంతంగా చీపురు, క్లాత్, బకెట్, మగ్ తీసుకొచ్చి తరగతులను శుభ్రం చేస్తారు. ఈ "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలే కాకుండా ఆ గ్రామానికి చెందిన స్వచ్ఛంద సంస్థలు, ప్రజా, విద్యార్థి, కుల సంఘాల నాయకులతోపాటు ప్రజలను భాగస్వాములను చేయనున్నారు. పాఠశాలలను సుందరంగా ముస్తాబు చేసి ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్ స్టా గ్రాం వంటి సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేస్తారు.


మరోవైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సైతం 'స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో పాల్గొని స్కూల్ ను శుభ్రం చేయనున్నారు. అందులో భాగంగా రేపు ఉదయం హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలం రేగొండ పాఠశాలకు వెళతారు. అక్కడ జరిగే టిఫిన్ బైఠక్ సమావేశానికి హాజరవుతారు. తాను సైతం సొంతంగా ఇంటి నుండి అల్పాహారాన్ని తెచ్చుకుని అక్కడున్న వారితో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేశారు. రేగొండ పాఠశాలలో ఎన్ని తరగతి గదులున్నాయి? ఒక్కో గది క్లీనింగ్ కు ఎంత మంది అవసరమవుతారు? అనే విషయంపై చర్చిస్తారు. ఒక్కో గదికి ఇద్దరు లేదా ముగ్గురికి బాధ్యత అప్పగిస్తారు. ఈనెల 13న తాను సైతం సొంతంగా చీపురు, క్లాత్, బకెట్ తీసుకుని తన పార్లమెంట్ ఒక తరగతిని ఎంచుకుని ఆ గదిని స్వయంగా శుభ్రం చేస్తారు.

"స్వచ్ఛ పాఠశాల" నేపథ్యంలో బండి సంజయ్ మాట్లాడుతూ... "బడి మనది. ఆ బడిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది. ఊరూవాడా కదలి వచ్చి "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో భాగస్వాములు కండి. స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు సహా ప్రతి ఒక్కరూ కదలిరండి. ముఖ్యంగా రాజకీయాలతో సంబంధం లేకుండా బీజేపీ సహా అన్ని పార్టీల నాయకులు తమ తమ జెండా, ఎజెండా, పార్టీ కండువాలను పక్కన పెట్టి స్వచ్ఛందంగా తమ తమ గ్రామాల్లోని పాఠశాలల్లో రేపు ఉదయం నిర్వహించే టిఫిన్ బైఠక్ కార్యక్రమానికి తరలిరండి. ఈనెల 13న "స్వచ్ఛ పాఠశాల" పేరుతో ఆయా పాఠశాలలను పరిశుభ్రం చేసి సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో పాల్గొనండి"అని కోరారు.

జమ్మికుంటలో ప్రముఖులు, డాక్టర్స్ తో కేంద్ర మంత్రి భేటీ




జమ్మికుంట పర్యటనలో భాగంగా ఈరోజు మధ్యాహ్నం శిశు మందిర్ పాఠశాలలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్లతోపాటు ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమావేశమయ్యారు. మోదీ పాలనలో వైద్య రంగంలో జరిగిన అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. మోదీ పాలనలో ఆరోగ్య రంగంలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు అర్ధమయ్యేలా వివరించాలని ఆయా డాక్టర్లను కోరారు. ఈసమావేశంలో ఐఎంఏ హుజూరాబాద్ జమ్మికుంట ప్రెసిడెంట్ డాక్టర్ కె.తిరుపతి, ఎథిక్స్ ఛైర్మన్ సీహెచ్.శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ బి.రమేశ్, పి.శ్రీకాంత్, కె.దేవేందర్ రెడ్డి, మురళి, ప్రవీణ్, సంపత్, సాయి, కిశోర్, ఆకుల శ్రీనివాస్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం జమ్మికుంటలోని పాకాల రవీందర్ రెడ్డి నివాసంలో పలువురు ప్రముఖులను కలిశారు. నరేంద్రమోదీ 12 ఏళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మోదీ పాలన విజయాలను, చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా మోదీ 12 ఏళ్ల పాలనా విజయాలపై ముద్రించిన పుస్తకాలను వారికి స్వయంగా అందజేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, స్థానిక బీజేపీ నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.


Hello... SULTANABAD
Now Neha Concept High School
Under the management of
Siddartha
GROUP OF SCHOOLS
EMPOWER. INSPIRE. ACHIEVE
IVY
CBSE
HIGH SCHOOL
Narsaiahpalli, Mndl: SULTANABAD, Peddapalli District
90633 69083
30 YEARS
OF EXCELLENCE
SIDDARTHA
ADMISSIONS
OPEN
2026 - 27
Day & Residential
Sripal Reddy Dasari
Chairman
K.VISHWAKSEN
TELANGANA STATE
6th RANK
TOP SSC MARKS
592 /600
KARIMNAGAR DISTRICT
1st RANK
TOTAL STRENTH - 452
ABOVE 570 MARKS - 31
ABOVE 550 MARKS - 122
ABOVE 500 MARKS - 306
30 YEARS OF EXPERIENCE
ACADEMIC EXCELLENCE
IIT FOUNDATION
TRANSPORT
RESIDENTIAL
BHAGATHNAGAR 92906 69083
MANKAMMATHOTA 9205 69083
CHOPPADANDI 91778 69083
VIDYANAGAR 99128 69083
IVY CBSE HIGH SCHOOL 90946 12222

## ప్రతి బిల్లుకూ లంచం.. అది రాధిక స్పెషాలిటీ



**జనసైన్యం సిటి**

ఫోన్ నుంచి బినామీ అకౌంట్లకు ట్రాన్స్ఫర్ ఏసీబీకి చిక్కిన కరీంనగర్ సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు కమిషన్ పద్ధతిలో బినామీ అకౌంట్ల ద్వారా లంచాలు తీసుకున్న కరీంనగర్ జిల్లా సంక్షేమశాఖ కార్యాల యంలో సీనియర్ అసిస్టెంట్ రాధి కను కరీంనగర్ ఏసీబీ అధికారులు అరెస్టుచేశారు. లబ్ధిదారులకు నిత్యావరస సరుకులు, గుడ్లు సర ఫరా చేసే కాంట్రాక్టర్లకు చెల్లించా ల్సిన బిల్లులు రాధిక పర్యవేక్షిస్తున్న ది. ప్రతి బిల్లుకూ రాధిక బినామీ అకౌంట్ల ద్వారా కమిషన్ తీసుకునేది. దీంతో బిల్లుల చెల్లింపు విషయంలో ఇబ్బందుల కు గురి చేస్తున్నదని పలు వురు ఏసీబీకి ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో వివిధ అకౌం ట్లకు రూ.2.37 లక్షలు ట్రాన్స్ఫర్ అయినట్టు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆమెను అదుపులోకి తీసుకొని, కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్



**జనసైన్యం సిటి**

కరీంనగర్ రూరల్ మండలం ముగ్దుంపూర్,బహదూర్ఖాన్ పేట్ లో సుడా నిధులతో పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ముగ్దుంపూర్ మెయిన్ రోడ్డు ఆనుకొని 5 లక్షలతో డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం బహదూర్ఖాన్ పేట్ లో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజల కోరిక మేరకు అవసరమైన చోట అభివృద్ధికి నిరంతరంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని రాబోయే రోజుల్లో ఇంకా అనేక అభివృద్ధి పనులు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమాలలో శ్రీగిరి రంగారావు,బహదూర్ఖాన్ పేట్ సర్పంచ్ గుర్రం తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ రమేష్, వార్డ్ మెంబర్ తప్పట్ల అంజయ్య, మరియు దుబ్బపల్లి సర్పంచ్ మోతే ప్రశాంత్ రెడ్డి,చామనపల్లి సర్పంచ్ బోగొండ అయిలయ్య, చర్లబుత్కూర్ సర్పంచ్ కూర నరేష్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం అంజిరెడ్డి,పంచాయతీ కార్యదర్శి మహేందర్, మొగ్దుంపూర్ గ్రామ వార్డ్ మెంబర్ మల్లారెడ్డి,సిరిగిరి రంగారావు,శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేనిపురలో డ్రైనేజీ పూడికతీత కార్యక్రమం ప్రారంభం



**జనసైన్యం సిటి**

వర్షాకాలం దృష్ట్యా కరీంనగర్ నగర ప్రజలకు పారిశుధ్య పరమైన ఇబ్బందులు తలెత్తకుండా కరీంనగర్ నగరపాలక సంస్థ ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా, ఈరోజు నగరంలోని హుస్సేనిపుర (34వ డివిజన్) పరిధిలో డ్రైన్లలో పేరుకుపోయిన చెత్తను, పూడికను తొలగించే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. వర్షాకాలంలో డ్రైనేజీలు బ్లాక్ కావడం వల్ల రోడ్లపైకి నీరు చేరడం, దోమల బెడద పెరిగి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, ఈ పూడికతీత పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు కూడా తమ ఇళ్లలోని చెత్తను డ్రైన్లలో వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందించి నగర పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ , బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ మరియు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ,34వ డివిజన్ కార్పొరేటర్,మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

## ఇంటర్మీడియట్ ఇంప్రూవ్‌మెంట్ ఫలితాల్లో ట్రినిటీ విద్యార్థుల ఘన విజయం




**జనసైన్యం సిటి**

కరీంనగర్: రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రకటించిన ఇంటర్మీడియట్ ఇంప్రూవ్‌మెంట్ ఫలితాల్లో కరీంనగర్లోని ట్రినిటీ జూనియర్ కళాశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచి అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఈ కళాశాల విద్యార్థులు భారీ సంఖ్యలో అత్యుత్తమ మార్కులు సాధించి కళాశాల కీర్తిని మరోసారి చాటిచెప్పారు.

1. ఎం.పి.సి (M.P.C) విభాగంలో 470 మార్కులకు గాను 468 మార్కులు మార్కులు సాధించిన మా విద్యార్థులు:: ప్రహలా ప్రాంసిక, లాస్య.. శ్రీ చరణి, లహరి, కీర్తన, హరిణ శ్రీ, లాస్య ప్రియ, డీ. జై కుమార్ , నవీన్ , సృశాంత్, వైష్ణవి , హర్షిని.

బై.పి.సి (దీఋా.జ) విభాగంలో 440 మార్కులకు గాను 438 మార్కులు మార్కులు సాధించిన మా విద్యార్థులు: సోనియా బిస్తా, అఖిల, విష్ణు ప్రియ ,. అక్షర, మనీష నిత్య మీన, . సిరి చందన, వర్షిత , తేజస్ , దివ్య , మనీష

.3. సి.ఇ.సి (C.E.C) విభాగం:. మౌనిక -- 495 మార్కులు బి. హారిక -- 495 మార్కులు ఎమ్. అశ్మిత -- 495 మార్కులు

4. ఎమ్.ఇ.సి (వీ.జు.జ) విభాగం: ఇ. అఖిల -- 488 మార్కులు

విభాగాల వారీగా సాధించిన అత్యుత్తమ ఫలితాలు:1. ఎం.పి.సి (వీూ.జ) విభాగం: 468 మార్కులు 12 మంది విద్యార్థులు, 467 మార్కులు మరియు అంతకంటే పైగా 31 మంది విద్యార్థులు, 466 మార్కులు మరియు అంతకంటే పైగా 53 మంది విద్యార్థులు, 460 మార్కులు మరియు అంతకంటే పైగా: 177 మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు

2. బై.పి.సి (దీఋా.జ) విభాగం:438 మార్కులు : 10 మంది విద్యార్థులు 437 మార్కులు మరియు అంతకంటే పైగా: 14 మంది విద్యార్థులు, 436 మార్కులు మరియు అంతకంటే పైగా: 20 మంది విద్యార్థులు , 430 మార్కులు మరియు అంతకంటే పైగా : 46 మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు

ఈ ఘన విజయం సందర్భంగా ట్రినిటీ జూనియర్ కళాశాల వ్యవస్థాపక చైర్మన్ శ్రీ దాసరి మనోహర్ రెడ్డి టాపర్లను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల అంకితభావం, నిరంతర కృషి, మరియు క్రమశిక్షణే ఈ అద్భుత ఫలితాలకు ప్రధాన కారణమని ఆయన కొనియాడారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన తల్లిదండ్రుల సహకారాన్ని, వారి నమ్మకాన్ని ఆయన అభినందించారు. అలాగే, అహర్నిశలు శ్రమించి విద్యార్థులను తీర్చిదిద్దిన అధ్యాపక బృందం యొక్క నిబద్ధతను ప్రశంసించారు. ప్రతి సంవత్సరం ట్రినిటీ కళాశాల ఇంటర్మీడియట్‌తో పాటు xxu జీజుజు వీూxచీ డ ాూణవాూచీజుణ, చీజుజు వంటి జాతీయ స్థాయి పరీక్షలలో అగ్రస్థానంలో నిలుస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల శ్రమ స్ఫూర్తిదాయకం: కళాశాల చైర్మన్ శ్రీ దాసరి ప్రశాంత్ రెడ్డి:

కళాశాల చైర్మన్ శ్రీ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, ట్రినిటీ జూనియర్ కళాశాల విద్యార్థులు సాధించిన ఈ అసాధారణ ఫలితాలు తమకెంతో సంతోషాన్ని, గర్వాన్ని కలిగించాయని అన్నారు. విద్యార్థులు సాధించిన ప్రతి మార్కు మరియు ప్రతి ర్యాంకు వెనుక ఎంతో కఠోర శ్రమ దాగి ఉందన్నారు. లక్ష్యాన్ని చేరుకోవడానికి వారు చూపిన ఏకాగ్రత, పట్టుదల నిజంగా స్ఫూర్తిదాయకమని కొనియాడారు. యాజమాన్యంపై నమ్మకముంచి, నిరంతరం మద్దతుగా నిలిచిన తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులను ఎంతో సమర్థవంతంగా గైడ్ చేసి, ఈ విజయానికి బాటలు వేసిన అధ్యాపక బృందాన్ని ఆయన అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాలలో ఘనంగా విజయోత్సవ వేడుకలు - టాపర్లకు సన్మానం:

కళాశాల డైరెక్టర్ శ్రీమతి దాసరి మమతా రెడ్డి టాపర్ల కఠోర శ్రమను, శ్రద్ధను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల విజయ ప్రస్థానంలో తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల అంకితభావం ఎనలేనివని ఆమె పేర్కొన్నారు. ఈ అద్భుత విజయాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రాంగణంలో విజయోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించి, టాపర్లను ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పిల్లల విజయానందాన్ని పంచుకున్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, తమ అనుభవాలను పంచుకుంటూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తామని సంకల్పం చాటారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రాంగణాల ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ట్రినిటీ సంస్థల నుండి మరింత మెరుగైన, అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు తాము నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా కళాశాల బృందం స్పష్టం చేసింది.

## కరీంనగర్ 49వ డివిజన్‌లో నూతన ఓపెన్ జిమ్ ప్రారంభం



**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగరంలోని 49వ డివిజన్ (విద్యానగర్) పరిధిలోని న్యూ కురుమవాడలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఓపెన్ జిమ్'ను మేయర్ కొలగాని శ్రీనివాస్ మరియు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ మరియు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన 'ఫిట్ ఇండియా' నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారి ప్రత్యేక సహకారంతో, సీఎస్ఆర్ (CSR) నిధులను వెచ్చించి నగరంలో ఈ సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం విద్య నగర్ లోని న్యూ కురుమవాడలో శ్రీ బద్ది పోచమ్మ దేవాలయాన్ని సందర్శించి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి-ప్రకాష్, 48వ డివిజన్ కార్పొరేటర్ కర్రే పద్మ-అనిల్ కుమార్, 47వ డివిజన్ కార్పొరేటర్ గాజ రమ-శివరాంలతో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.